and all that. It has appeared in the press that only a particular section of people, and their property were aimed So what steps do the Government propose to take? It will be better if a statement is made

re: SATYAGRAHA BY SRI SUBRAHMANYAM, A CONGRESS WORKER, DEPRECATING THE PROBITION POLICY OF THE GOVERNMENT.

శ్రీ జి. సి. వెంకన్న:—ఈవేళ శాసనసభ వద్ద ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు, కాంగ్రెసులో పనిచేసినవారు గాంధీజీ శిష్యులు ప్రొహిబిషన్ అమెండుమెంటు చట్టం చేయకూడదని ఆమరణాంతం నిరాహారదీక్ష ప్రారంభించినట్లున్నది దానిని విరమించేటట్లు ప్రయత్నంచేస్తారా?

Mr. Speaker:—The question hour is over. After the question hour there cannot be another question hour. Now there is a way of bringing all these as per the provisions in the Assembly Rules. Every Member cannot straightaway get up and ask the Minister concerned what he has got to say about this. Please bring it under some provision, give notice and I will admit it and consider if it is an important matter and call upon the concerned Minister to make a statement. Straightaway every member cannot get up and say that so and so is offering satyagraha and what is the Minister to say about it. The Minister may not be aware of it. I may not be aware of it It is better that we deprecate this kind of procedure. Rules are there and particularly hon. Members like Mr. Ramachandra Rao Deshpande etc., who are advocates and who know all the rules can bring it under one of the Rules and give notice.

Sri Ramachandra Rao Deshpande:—There is nothing like that we do not want to give notice under the concerned rules. But the only thing is because it is a matter of urgent nature and because there appears to be a strike and the business community has closed down all the shops, I want the Government to come out with a statement. It is not as though we do not want to observe any rules. We would certainly observe rules.

Mr. Speaker:—It might be an urgent matter. I am not speaking of the urgency or the importance of the matter. But still the hon. Member has to give notice under some of the provisions of the Rules. I will call upon the concerned Minister to make a statement. Straightaway the Minister concerned may not be in a position to make a statement unless the notice is there.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re NEWS ITEM ON THE EXISTENCE OF A COUNTRY-BOMB FACTORY IN THE COMMUNIST PARTY OFFICE, DHARMASAGAR.

Mr. Speaker:—Now there are three Call Attention Notices and the first one is given notice of by Sri K. Lakshmana Dass, calling the attention of the Chief Minister regarding the news item on the existence of a country bomb factory in the Communist Party Office, Dharmasagaram.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం):- అధ్యక్షా, జూలై 29న తేదీన వరంగల్లు జిల్లా, ధర్మసాగరం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులో నాటు బాంబులు తయారుచేసినట్లు 30వ తేదీ ఆంధ్ర పత్రికలో ప్రకటించబడింది. ఆనాడే తమ దృష్టికి తెచ్చాము. మరల నోటీసు ఇచ్చాము. ఇది చాలా ప్రమాదమైనది ఇది చాలా తీవ్రంగా యోచనచేయవలసిన విషయమని మనవిచేస్తున్నాను ఇదేవిధంగా ఒక సారి మావో ఫోటోను పెట్టినప్పుడు తమ దృష్టికి తెస్తే, తరువాత అన్ని రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిలోనికి తెచ్చినతరువాత కొంత ఆలస్యమైనా చర్యతీసుకోవడం జరిగింది, ఈ నాటుబాంబులు చేసే ఇల్లు చూస్తే కమ్యూనిస్టు ఆఫీసు, 12 అడుగుల ఎత్తు గోడలున్నచోటు, అయిదుగురికి దెబ్బలు తగిలాయి. అందరికీ కాళ్ళు మొహానికి, అంటే front portion లోనే దెబ్బలుతగిలాయి, వెనుకభాగంలో తగులలేదు. అయిదవ తేదీన మద్రాసు నుంచి ఒక Explosives Inspector వచ్చారు అక్కడ ఒకనుయ్యి ఉన్నది అందులో పది బాంబులు దొరికాయి, మనకు గుల్జారిలాల్ నందాగారు ఒక హెచ్చరికచేశారు, ఈ దేశంలోని కమ్యూనిస్టులు తిరిగి సాయుధపోరాటానికి సంసిద్ధం అవుతున్నారని హెచ్చరికచేసిన సమయంలో మన నడిగడ్డపై బాంబులు తయారుచేస్తున్నా రంటే తీవ్రమైన విషయం దురదృష్టవశాత్తు ఒక్క వరంగల్లు దగ్గరే ఈ ప్రేలుడు జరిగింది. అక్కడే బయటకు వచ్చింది. ఇంకా ఎన్ని ప్రాంతాలలో ఇటువంటివి జరుగుతున్నాయో! దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు కొంత ఆలస్యమైనా మనం ఆగవచ్చును కాని దేశస్వాతంత్ర్యం విషయంలో జాగ్రత్త వహించాలి. రాముకూడా స్వాతంత్ర్యం కోసమై జైలుకువెళ్ళి ఎటువంటి త్యాగాలుచేసాకో ప్రత్యేకంగా చెప్ప నక్కరలేదు. చైనా ప్రోత్సాహంతో నాటుబాంబులు తయారుచేసి ప్రజలలో అరాజకాన్ని సృష్టించడానికి ప్రయత్నం జరుగుతున్నపుడు ప్రభుత్వం సరియైన చర్య గట్టిగా తీసుకోవాలి ఇది ఏ విధంగా జరిగింది, ఇతర జిల్లాలలోకూడా జరుగుతు న్నాయా అనేది ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా విచారణచేయించాలి. స్పెషల్ పోలీసును ఏర్పాటుచేసి కమ్యూనిస్టుల వడవడి ఏ విధంగా ఉన్నదో జాగ్రత్తగా పరిశీలన చేయాలి. ఎవరో 50 మందిని జైలులో పెట్టినంత మాత్రం చేత తృప్తి చెందకూడదు. కమ్యూనిస్టు లందరిపై కొంత జాగ్రత్తగా చూసి అవసరమైన చర్యలు, జైలుకు పంపడమో ఏమో చేయాలికాని లేకపోతే దేశంలో ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడతాయని మనవిచేస్తున్నాను మన ముఖ్యమంత్రిగారు వెంటనే చర్యతీసుకుంటూని ఢిల్లీ ప్రభుత్వానికి తెలియజేసి Left Communists ను దేశంలో అరికట్టడానికి ఏర్పాట్లు చేయాలని ప్రార్థనచేస్తున్నాను.

—

Sri K. Brahmananda Reddy :—On 28-7-1965 at about 2-30 P.M there was a loud explosion at the Office of the Communist Party, Dharmasagaram village, in the limits of Madikonda Police Station, Warangal District. Sri Kotti Elia, one of the local communists, orally reported to the Police Patel that some Congress people thrown bombs on the Communists from the rear side of their Office and ran away. This is the modus operandi, Sir.

Immediately the Police Patel informed the Madikonda Police Station after registering a case in Cr.No. 93,65 under section 307, 324, 325 I.P.C., 5 of the Explosives Act and 3 of the Explosive Substance Act The S I of Police C I, Warangal Taluk immediately proceeded to the spot for investigation The S P also reached the spot at 6 P M on the same day. The Police found (1) B Anandam (2) Ch Seetharam Reddi (3) B. Linga Reddi (4) B Sanjivi and (5) B Venkataram Reddi injured and lying They were immediately removed to the M G M. Hospital, Warangal, for treatment They are reported out of danger; but the faces of Nos. 1 and 3 above were reported fully charred It would appear that they have been permanently blinded while the hands of No 2 were blown off, resulting in loss of three fingers.

Mr. Speaker:—Completely

Sri K. Brahmananda Reddy:—The A R Police, who were on patrol duty in the village, could persuade the crowd to move away from the scene and preserve the remains of the scene till the Police Officers arrived. The following is a description of the Communist Party office and the scene of explosion.—

The Communist Party Office at Dharmasagarm was rented, for about 3 years, in the house of Sri S Veeramallu who lives at Hanamakonda. It was in the north of the village about 30 yards away from the main road. It has a compound wall of 9 ft. height with glass pieces embedded on it, enclosing a rectangular piece of land. It has an entrance opening into the lane and none can enter the building without alerting the inamates. The building consists of an open verandah, with a small room on its south Next to the verandha is a hall of about 12'×8' with 3 doors. The walls are of mud plastered with lime on the inside and the roof was tiled over country rafters.

The explosion occurred in the hall referred to above There was blackening of the wall on the western and rear sides of the hall and the area was spitted. Torn pieces of paper, broken stones, glass pieces and dirt were scattered over the entire place. The roof on the top had been blown off, displacing the tiles, some of the pieces were scattered in the field to the north. The plaster on the wall inside had fallen off. The door on the eastern side had been blasted open from inside, with a portion of left shutter torn off. There were blood stains also on it. The appearance indicated as if it was closed at the time of explosion. The door in between the inner two rooms was also shattered due to the blast. The plaster around the door opening on to the front verandah had fallen off outside, indicating that this door was also closed at the time of explosion. There were several blood stains on the ground, walls, doors and windows in the hall.

At the north-east corner of the compound also, some glass pieces and large quantity of powdered glass pieces,some yellow coloured newspapers, hay and some black substance in a pot, were found. On the western side also there were glass and stone pieces and signs of stone

having been powdered on a big granite stone There was a small well in the north-west of the Office, with torn pieces of paper floating on the water. Blood stains were seen on the rear of the office, where the victims were lying after the incident

According to the Police, all the doors were closed at the time of incident, that the Communists had previously used such bombs in Cr. No 70/65 that the injured were manufacturing cracker bombs to use them for attacking the Congress group when necessity arose and that due to inexperience in handling the explosives, the explosion occurred. The five injured and a sixth Sri Kotti Elia were arrested on 30-7-1965 and 29-7-1965 respectively and remanded to judicial custody The injured were however undergoing treatment in the hospital.

A magisterial enquiry under section 9 of the Explosives Act was held into the incident and the enquiry report is awaited The Inspectors of Explosives, Madras and Nagpur, were informed of the incident The Police have been vigorously pursuing their efforts to trace the source of the explosives and to unearth all persons involved in the conspiracy behind their manufacture

re · PLIGHT OF SURVEILLANCE STAFF OF THE NATIONAL MALARIA ERADICATION PROGRAMME IN ADILABAD DISTRICT.

Mr Speaker:—The second call attention motions given notice of is by Sri P. Narasa Reddy.

Sri P Narasa Reddy (*Nirmal*) —Mr. Speaker Sir, the National Malaria Eradication Programme has been as usual in all the districts is also in Adilabad District. So far as this scheme is concerned, the staff that has been employed by the Department has been very inadequate due to which there has been many shortfalls in not only the expenditure but also in the coverage of the area Adilabad District is about 6,200 sq milles in area. But however the density of population in this district has been very less, that is, about 10,19,000. So the staff that has been employed for undertaking this work has been in accordance with what it is in other districts as well

[*Mr. Deputy Speaker in the Chair*]

Now, in view of the area and the vast distance between the villages, the staff that is employed at present is not sufficient to cover the entire area, apart from the fact that the work is suffering, the surveillance party is posing great hardship and dificulties in undertaking this programme. So far as some of the Taluks are concerned, such as Uthnur, Asifabad and Sirpur and to great extent the Laxettipet Taluk, there is lot of tribal area and small group of houses, that is, Lambadies and all inhabitated at various places. So, it is very difficult for the meagre surveillance staff there to cover all these villages within the stipulated time. So far as this scheme is concerned, as all the Members are aware, the Central Govenment would also give some aid. It is

చూశారు. ఆ మార్జిన్‌ను సరిచేసి అక్కడ రిటైలర్స్ అందరికి ధాన్యం దొరికేదానికి ప్రయత్నం చేస్తున్నారు కనుక ఇబ్బంది లేదని మనవి చేస్తున్నాను. నాగార్జున సాగర్ డామ్, లెఫ్టు కెనాల్ రైట్ కెనాల్ వాటికి సంబంధించిన కొన్ని కోఆపరేటివ్ సొసైటీలు అక్కడ వున్నాయి. అవి ఇతర జిల్లాల నుండి ధాన్యం తీసుకు వచ్చి పేద ప్రజలకు అమ్మటానికి డబ్బు లేకపోతే ప్రభుత్వమే ఒక్కొక్క సంస్థకు 50 వేల రూపాయాలు అప్పు ఇచ్చి ధాన్యం తెచ్చి అమ్మటానికి కూడా ఏర్పాటు చేశారు. అక్కడి పరిస్థితిని Board of Revenue వారు సివిల్ సప్లయిస్ వారు జాగ్రత్తగా చూస్తున్నారు. అక్కడ ఏమీ ఇబ్బంది లేదని మనవి చేస్తున్నాను.

re ARREARS PAYALBE TO THE SUGARCANE GROWERS BY THE CHALLAPALLI SUGAR FACTORIES.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అధ్యక్షా, sugar factori s ఎలా పని చేస్తున్నాయో మనందరకు తెలుసు. రైతుల నుండి cane తీసికొని సరైన time కు డబ్బు ఇవ్వరు చట్టంలోని rules ప్రకారం cane తీసికొన్న 15 రోజులలోపు డబ్బు చెల్లించవలసివుంది కాని ఏ ఫ్యాక్టరీ వారూ చెల్లించరు ముఖ్యంగా చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరి వారు 6 నెలల నుండి చెల్లించకుండా 30 లక్షల రూపాయలకు పైన బకాయ పెట్టటం జరిగింది ప్రభుత్వ దృష్టికి ఈ విషయం తీసుకు వచ్చినా ఎందుకు జోక్యం చేసుకోవటం లేదో అర్థం కావటంలేదు. Land revenue లాగా collect చేయటానికి చట్టంలో అవకాశం వుందని చెప్పవచ్చు కాని 30 లక్షలు ఫ్యాక్టరి యజమానుల వద్ద వున్నప్పుడు ఎంత వడ్డీ అవుతుంది? ఆ వడ్డీ రైతులకు ఇవ్వటం కాని, వారి అవసరాలు తీర్చటం కాని లేదు. చల్లపల్లి ఫ్యాక్టరీ కాకుండా యింకా చాలచోట్ల దారుణమైన పరిస్థితులున్నాయి. care తీసుకోవటంలో కూడా డిస్క్రిమినేషన్ చూపిస్తున్నారు. పర్మిట్లు వున్నవారి వద్ద తీసికోకుండా, లేనివారి వద్ద తీసికొన్న ఇన్‌స్టెన్సెస్ అనేకం వున్నాయి. నేను ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి కారణం దానికి సరైన హామీ యివ్వలేదు కనుక Rule 74 క్రింద తీసుకురావలసిన అవసరం తగ్గింది. డెఫినిట్‌గా 15 రోజులలో యిప్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. 15 రోజులు వదిలిపెడితే అసలు రైతాంగం బ్రతకలేదు ఏ ఫ్యాక్టరీ అయినా సరే వెంటనే స్టాక్స్ తీసుకుని వాళ్ళకు చేరేట్లుగా చేయవలసిన అవసరమున్నది. బ్యాంకులదగ్గర అప్పు తీసుకుని వాళ్ళ సొంత ఖర్చులకు వాడుకోవడం జరుగుతోంది. Land revenue ప్రకారంగా వసూలు చేయాలనివుంది. అన్నీవుండి అల్లుడినోట్లో శనిమాదిరిగా వుంది. రైతాంగానికి మాత్రం అవి అందడంలేదు మంత్రివర్గం దీని విషయంలో వెంటనే జోక్యం చేసుకుని వడ్డీతోసహా వారికి యివ్వాలనిచెప్పి నేను మీద్వారా మంత్రివర్గదృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—అధ్యక్షా! చల్లపల్లి షుగర్స్ లిమిటెడ్ వారు 1,41,734 టన్నులు చెరుకు రైతులదగ్గరనుండి కొన్నారు. దీని మొత్తం ఖరీదు 75,96,981 రూపాయలు టన్నుకు 53.64000 లు చొప్పున జూలై ఆఖరు వరకు సుమారు 45 లక్షల రూపాయలు ఉత్పత్తిదారులకు యివ్వడం జరిగింది. ఇంకా

30,19,969 రూపాయలు బాకీపడ్డారు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌కు అధికారం వుంది చట్టప్రకారం నోటీసుయిచ్చాం

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—వడ్డీ పోతుందికదండీ !

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—చర్య తీసుకోవడం చాల సులభం రైతులకు డబ్బు కావాలి వాళ్ళను అడిగితే 80, 90 వేల చక్కెరబస్తాలు వున్నాయి. Government of India వారు release చేయడంలేదు ఈ చక్కెర కావాలంటే మీరు తీసుకోండి అనే పరిస్థితిలో వారు చెపుతున్నారు. షెడ్యూలు బ్యాంకులు అప్పులు యిస్తాయని చెపుతున్నారు ఈ మధ్య బ్యాంకు restrictions వల్ల చాలా కష్టంగావుంది చక్కెర అమ్మినపుడు ఆ డబ్బు రైతులకు యిస్తున్నారు. Arrears of land revenue క్రింద వసూలుచేయడానికి అధికారం వుంది వసూలుచేయడానికి ప్రయత్నం చేస్తాం. బ్యాంకుల్లో అప్పులు దొరకని కారణాలవల్ల దొరకడం ఆలస్యమవుతోంది అతి శీఘ్రంగా వసూలుచేయడానికి ప్రయత్నంచేస్తాం వడ్డీ యివ్వవలసివస్తే అదికూడా పరిశీలించి చేస్తామనిచెప్పి మనవిచేస్తున్నాను

శ్రీ వి విశ్వేశ్వరరావు :—మంత్రిగారు షెడ్యూలు బ్యాంకులు యివ్వడంలేదని అన్నారు, ఎన్నో లెక్కలు చెప్పారు షెడ్యూలు బ్యాంకునుంచి ఎంతో అప్పు తీసుకున్నారు. అదంతాకూడా రైతులకే యిచ్చారా ? లేకపోతే ఏమిచేశారనే లెక్క చెపితే బాగుండేది మంత్రిగారు యింకెందుకు చెప్పడంలేదో అర్థంకావడంలేదు. మరో విషయం, ప్రత్యేకించి చల్లపల్లి షుగర్స్‌లోనే పంచదార మిగిలిపోయిందా ? లేకపోతే రాష్ట్రంలోని యితర 13, 14 ఫ్యాక్టరీలలోకూడా మిగిలిపోయిందా ? ఈ సంగతికూడా చెపితే బాగుంటుంది 31 లక్షల టన్నుల పంచదారను ఒక్క ఆంధ్రలోనే కేంద్ర ప్రభుత్వంవారు విడుదల చేయలేదని చెప్పడం సమంజసంగా లేదని తిరిగి ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అదనంగా information ఏమైనా ఇస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—తప్పకుండా వసూలుచేసి రైతులకు యిస్తామని చెప్పాను మొత్తం 75 లక్షల రూపాయలలో 45 లక్షలు యివ్వడం జరిగింది 30 లక్షలు యివ్వవలసివుంది. Arrears of land revenue క్రింద వసూలుచేసేదానికికూడా ప్రయత్నం చేస్తున్నాం. అతి శీఘ్రంగా వసూలుచేయడానికి ప్రయత్నంచేస్తాం

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—70 లక్షలలో 40 లక్షలు యిచ్చారు. 31 లక్షలు యివ్వాలి. షెడ్యూలు బ్యాంకు యివ్వలేదని—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆ వివరములు లేవు యిప్పుడు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అవి తెప్పిస్తారా అని అడుగుతున్నాను. అన్ని banks కు లేనపుడు దీనికి ఒక్కదానికే ఎందుకు వచ్చిందని ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—ఇవన్నీ అనవసరం అధ్యక్షా! వాళ్ళు డబ్బు యివ్వాలి అది మేము అంగీకరిస్తున్నాం. తప్పక వసూలుచేసియిస్తాం Factory rules ప్రకారంగా వాళ్ళు చక్కెర చూపుతున్నారు. అది అమ్ముకుని యిస్తామని చెప్పారు. వసూలుచేసే పద్ధతి అంతా చేస్తాం.

PAPERS LAID ON THE TABLE

ANNUAL REPORT OF THE SINGARENI COLLIERIES CO. LTD., FOR THE YEAR ENDED 31-3-1964 TOGETHER WITH THE AUDIT REPORT AND THE COMMENTS OF THE COMPTROLLER AND AUDITOR-GENERAL OF INDIA.

Sri N. Ramachandra Reddy:—On behalf of the Chief Minister I beg to lay on the table under section 619 (A) (2) of the Companies Act 1956, a copy of the annual report of the Singareni Collieries Co. Ltd., for the year ended 31-3-1964 together with the audit report and the comments of the Comptroller and Auditor-General of India.

Mr Deputy Speaker.—Paper laid on the Table.

POINT OF INFORMATION

re.-ANSWERS TO UNSTARRED QUESTIONS.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా! మా దగ్గర unstarred question 48 పెట్టారు Information యేమీ పెట్టలేదు. "There is no Pedavadlapudi" అని వ్రాశారు. 5 వేల జనాభా కలిగిన ఊరు అది. అసలు ఊరే లేదని వ్రాశారు. స్టార్డు question అయితే మేము అడగవచ్చు, చెప్పవచ్చు. ఇదేమో అంతటితోనే పోతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మీరు వ్రాసి పంపిస్తే జవాబు తెప్పిస్తాం.

GOVERNMENT BILLS

THE ANDHRA PRADESH (ANDHRA AREA) TENANTS AND RYOTS PROTECTION (AMENDMENT) BILL, 1965.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:—కౌలుదార్ల రక్షణ చిత్తుచట్టం 6 సంవత్సరాల ముందు శాసనసభలో ప్రవేశపెట్టారు. 1962 ఎన్నికలముందు వచ్చింది. సెలక్టు కమిటీ వేశారు. అది చాలవరకు చర్చచేసి evidence అంతా collect చేసినది. కొన్ని నిర్ణయాలు తీసుకున్నది అవి lapse అయివుండవచ్చు మరల ప్రవేశపెట్టి రెండు సంవత్సరాలయింది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ఆ బిల్లు వేరండి. ఇది వేరండి.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:—ఇది ఎందుకు తీసుకురావలసివచ్చిందో extension ఎందుకు కోరినారో చెపుతున్నాను. ప్రభుత్వానికి definite policy వుందో లేదో నాకు తెలియదు. [illegible] యితే అది Regional Committee యిదివరకేదాటి వచ్చివుండేది అందువల్ల [illegible] చేస్తే [illegible]. [illegible]

కౌలుదారులకుగాని, యిటు రైతులకుగాని యివమిశ్రమైన పరిస్థితి జరగాలంటే ఒక స్థిర మైన విధానం అవలంబించాలి. లేకుంటే అయోమయ పరిస్థితి వుంటుంది House ఒక సంవత్సరం కోరుతున్నదంటే 7 h October 1966 అని చెప్పారు అంతవరకు time యిస్తే మరల డిసెంబరులో ఎన్నికల్లో వుంటాం మనం కాబట్టి అది సాధ్యం కాని పని మంత్రిగారు నవంబరులో తీసుకువస్తామని హామీ యిచ్చినట్లయితే ఏదైనా చేయడానికి వీలుంటుంది ఇది 5వ, 6వ extension అనుకుంటాను. దీనికి మంత్రిగారు ఏదైనా చెప్పడానికి వీలుంటుందా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - అధ్యక్షా, ఇది 1946 లో ప్రారంభించిన దానియొక్క వరసక్రమం ఇప్పుడు వస్తున్నటువంటి tenent దీనికి సంబంధంకాదు. జమీందారి abolition జరిగినపుడు దానికి సంబంధించినటువంటిది. పూర్తికాకుండా వున్న కొన్ని ప్రాంతాలలో జమీందారులదగరనుంచి యివతలికి వచ్చేలోగా tenancy హక్కు పోయినవి కొన్ని వున్నాయి 1946 లో ప్రకాశంగారు, కళా వెంకటరావు గారి time లో తీసుకురావడం జరిగింది అప్పటినుంచి యిప్పటివరకు clear గా లేదు అందువల్ల కొన్ని జమీందారీలు, ఎస్టేటులు, వాటిని ఏమీ చేయకుండా తేలకుండా ఎప్పటికప్పుడు వస్తోంది వాళ్ళకున్న Tenancy Act జమీందారులకు declare కాలేదు కాకుండానూలేదు అందువల్ల peculiar position లో వున్నారు దానికి సంబంధించిన శాసనానికి యిది amendment ఆ Act యింకా ఎన్నాళ్లు ఉంటుందో మనం చెప్పలేం ఎందుకంటే యీ జమీందారీలు ఆంధ్ర area కు సంబంధించినవి అక్కడ జమీందారీలు రద్దు అవుతాయి, clearance position రద్దు అవుతాయనుకునే position యింకా రాలేదు Taken over అయినవి, taken over కాకుండాఉన్నవి dispute లో ఉన్నాయి High Court లో ఉన్నాయి ఈకేసుల్లో వాళ్ళకు protection యివ్వడం ప్రధానమయినది General గా Tenancy bill దీనికి సంబంధించినది వేరే ఉన్నది. ఈ బిల్లు ఉండడం అవసరమే ఈ బిల్లు Act కావాలని, అమలు జరగాలనే దానిలో ప్రభుత్వంతో నేను అంగీకరిస్తున్నాను 1946వ సంవత్సరంనుంచి ఎందుచేత ప్రభుత్వం clear cut గా జమీందారీలు రద్దయివాయని చెప్పలేకుండా ఉంది High Courts అడ్డం వచ్చాయంటే, రాకుండాకూడా కొన్ని ఉన్నాయి సత్తెనపల్లి తాలూకాలో తురకపాలెం అనే గ్రామం ఉంది దానికి మంగళగిరిపాడు అని మారుపేరు. ఆ గ్రామానికి మొట్టమొదట యీ R R Act apply చేశారు — జమీందారీచట్టం చేయకముందు — దాని ప్రకారంగా rent reduction ప్రకారంగా మూడు సంవత్సరాలు rent వసూలు చేశారు. అది treasury లో వుంది ఆ అగ్రహారందారు Estate Land Act క్రింద declare చేశారు కాబట్టి, యిది చెల్లదు, నేను Court కు వెళ్ళుతున్నానని, కోర్టుకు వెళ్లాడు. ఈ డబ్బును వాళ్ళు తీసుకోలేదు ఈ డబ్బు treasury లో 3 సంవత్సరాలుంది ఏమీ తేలలేదు కనుక నాకు మీరు డబ్బు యిస్తారా లేదా అన్నాడు Munsiff Court లో అతనికి అనుకూలంగా తీర్పు యిచ్చారు. Judgement రాగానే 3 సం॥ల శిస్తు నాకు యిస్తారాలేదాయని అడిగాడు. అప్పుడుశిస్తు యివ్వమంటే అడిగితే నాకు tenancy question లేదు. Absolute

right నాకున్నది. కనుక నా డబ్బు అడుగుతున్నాను. నేను చెప్పినట్లు నీవు ఒప్పుకో వాలి. నేను అడుగుతున్నాను కాబట్టి, నీవు నాకు పొలిగాడి యిప్పు యివ్వకపోతే పొలంనుంచి వెళ్ళకొడతాను అన్నాడు గవర్నమెంటు protection ఉంటుంది అంతకు ముందు 2,000 లు ప్రకారంగా మూడు సంవత్సరాలు ... treasury కి చెల్లించి ఆ తరువాత 3 సం॥లకు 36 రూ॥లు యిటనికి చెల్లించారు గవర్నమెంటు వారు యేమన్నారంటే అది return చేసినట్లయితే మా హక్కు పోతుంది, మీ claim పోతుంది అన్నారు. అది correct ప్రభుత్వం intention bad అని చెప్పడం లేదు మేముకూడా 6 రూ. లేకదా నష్టపడండి అని చెప్పాం ఇప్పుడది estate కాదన్నారు అలా అన్నప్పటికీ 6 రూ॥లు అతనికి return రావేదు అది ఏమయిందో యింతవరకు తేలలేదు ఇలాంటి అనామలస్ పొజిషన్ క్రియేట్ చేసినపుడు వాళ్ళు Tenancy Act పెట్టలేరాలి. R. R. Act ప్రకారంగా estate abolition రాకపోయి నట్లయితే tenant, అతనికి రెండు lists యిచ్చారు. ఎవరెవరు ఏయే పొలంలో ఉన్నారో ఒక లిస్టు తహసీలారు ఆఫీసుకు పిటిషన్ పెట్టించాం తహశీల్దారు గారిదగ్గర Act లో list ప్రకారంగా వసూలు చేశారు Position clear అయింది. వాళ్ళు tenents ఉన్నారని చెప్పకపోతే R. R Act క్రింద వసూలు చేయడానికి వీలుకాదు. ఏమైతే R. R. Act క్రింద వసూలు చేశారో అవి bonafied tenants Tenants అయినా కాకపోయినా దాని అక్యుపేషన్‌లో ఉన్నారు కనుక యీ act క్రింద అయినా tenants కావాలి? లేకపోతే Abolition Act క్రింద tenants హక్కు అయినారావాలి మనం పరిష్కారం చేసేందుకు యీ act ఉండడం అవసరం మీరు సంవత్సరానికి ఒకసారి extend చేయడమంటే నిన్న జరిగిన ఘటన మీకు తెలుసు, Act కోసం extend చేయడం మరచిపోయి అది వదిలేశారు. అది మన శాసన సభలో ఉంది కనుక యిబ్బంది లేకపోయింది. Act extend చేయకుండా ఉంటే అది lapse అయిపోతుంది. Restrospective effect తో తీసుకు రావచ్చును. మళ్ళీ position కోసం civil rights పెట్టవలసి ఉంటుంది. Criminal case కూడా అవుతుంది నేను మనవి చేసేదేమంటే సంవత్సరం కాకుండా రెండు సంవత్సరాలు తీసుకోండి యెక్కువ సంవత్సరాలు extend చేయడంవల్ల నష్టంలేదు. ఈ act వుండాలని చెప్పి యేమైతే ఉన్నాయో Rent Reduction Act క్రింద డబ్బు వసూలు చేసి మళ్ళీ అక్కడ వసూలు చేసి యివ్వకుండా వున్న పరిస్థితులున్నాయో అవి రాష్ట్రం మొత్తంమీద వున్నటువంటివి. Special Direction అన్నా అక్కడికి పంపించి రైతులకు రక్షణ యివ్వాలని యింకొక సంవత్సరం extend చేయాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వి. విశ్వేశ్వరరావు: — అధ్యక్షా, ప్రతిసారీ యేదో కారణంచెప్పి ప్రభుత్వం వారు యీ act ని ఒక సంవత్సరం పొడిగించమని కోరడం జరుగుతోంది. మొత్తం integrated Actతెస్తున్నామని గత సంవత్సరం మంత్రిగారు చెప్పారు ఆంధ్రకు, తెలంగాణాకు కలిపి ఇది సబ్-కమిటీలో వుంది. వాళ్ళు అవుతుందని చెప్పారు. ఇది 49 లో post అయినది. మరల సంవత్సరం పొడిగించడం ప్రభుత్వ అభిప్రాయం. యింకో విషయంకూడా చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో మరికొన్ని జమీందారీలున్నాయి.

రద్దు కాలేదు రద్దయ్యేంతవరకు యీ act ని పొడిగించాలి అందువల్ల యింకో సంవత్సరం పొడిగిస్తున్నామని చెప్పారు. ఈ కారణం objections and reasons లో చెప్పారు కాని అంతకుముందు చెప్పలేదు 49 లో యిది గవర్నమెంటుకు వచ్చింది తెలంగాణాలో యింతకుముందే యీ act చేశారు. జమీందారీ act చాలా మంచిదని, రైతులకు కొన్ని హక్కులు కల్పించవచ్చునని కాబట్టి యీ act ఆంధ్రకు వర్తించేట్లు గత 7, 8 సం॥ల నుంచి చెబుతూ వచ్చారు. తరువాత అనేక చట్టాలు తెచ్చారు. కొన్ని చట్టాలు integrated bill రాకపోయినప్పటికీకూడా ప్రస్తుతం అమలు జరపాలని చెప్పి ఏదో clause ద్వారా యిక్కడికి, అక్కడికి తేవ డానికి ప్రయత్నం చేశారు. శిస్తులు పన్నులు వచ్చినపుడుమాత్రం ప్రభుత్వం ordinance లు, G. O లద్వారా వీటన్నింటిని విస్తరింపచేయడానికి పూనుకున్నది. ఇటువంటి ముఖ్యమైన చట్టం రైతులకు ప్రత్యేకించి tenants కు రక్షణ కలిగే యీ చట్టానికి కాలయాపణ చేయడం జరుగుతోంది మనం రోజూ పత్రికలల్లో చూస్తున్నాం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ దీనికి వ్యతిరేకమని, అందువల్ల ఆ బిల్లు తాత్కాలికంగా వాయిదా పడుతున్నదనేది మనం వింటున్నాం ప్రభుత్వ వుద్దేశం యేమిటి? ఒక సంవత్సరం వాయిదావేయాలని చూస్తున్నారా? లేక ఇదేదోకాలయాపన చేస్తే, మేం తెస్తామని వాయిదా వేస్తూవస్తే రైతులకు ఆనందం కలుగుతుందని చూస్తోందో నాకు అర్థంకావడం లేదు ఒక వైపున Select Committee వుంది చర్చలు జరుగుతున్నాయి Tenants కు protection యివ్వాలని ఆంధ్రలో రక్షణ కలుగజేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది, కాని దానికి తగినటువంటి చర్య ప్రభుత్వం తీసికోలేక పోతున్నదని రైతులకు రక్షణ కలుగచేయలేక పోతున్నదని చెప్పి అర్థం అవుతోంది. ఈనాము చట్టాలుకూడా వస్తున్నాయి. జమీందారీ చట్టాలు వచ్చినప్పుడు ప్రతిసారి ఏదో ఒక amendment మనం తీసికొని వస్తున్నాం. ఎన్నోసార్లు ఈ 3 to 4 ని మార్చాలని ప్రయత్నం చేశాం. ఈ జమీందారి అనే పదనిర్వచణకు ఎన్నోసార్లు మనము ప్రయత్నం చేశాము ఎందుకని యిన్నిసార్లు చర్చిరావలసి వచ్చింది. అలా చర్చల వల్ల కానివ్వండి లేకపోతే High Court decision వల్లకానివ్వండి ఏమైనాకాని దీన్ని ఎన్నిసార్లు మార్చవలసివుంది మనదగ్గర ఒక సూటియైన మార్గంవుంటే దీన్ని మార్చ డానికి ఒడుదుడుకులు పడవలసిన అవసరం ఉండదు కాని ప్రభుత్వం ఎప్పటికప్పుడు దాన్ని సవరిస్తున్నాం అని చెప్పటంగాని రైతులకు రక్షణ కల్పిస్తున్నాం అని చెప్పటం గాని మాత్రం జరుగుతోందిగాని తీరా వచ్చేటప్పటికి దానికి ఒక చిన్న అవకాశం మాత్రం జరుగుతోంది ఆ చిన్న అవకాశం అయినా పోనీ నిజంగా అనేక సందర్భాలలో దీనికి ప్రత్యేకమైనటువంటి అభిప్రాయం చెప్పడం జరుగుతోంది అందువల్ల నేను కోరేది ఈ తెలంగాణాకే ఎందుకు ప్రభుత్వం కనీసం ఒక integrated బిల్లు వచ్చేంతవరకు అమలు చేయడానికి ఎందుకు పూనుకోవాలని అడుగుతున్నాను. ఈ సందర్భంలో యింకో విషయం కూడా చెప్పారు. ప్రభుత్వానికి కూడా అమెరికాలో జరిగినటువంటి వ్యవసాయ విధానం, పద్ధతులు, చట్టాలు అంటే ఎక్కువ అభిమానం వుంది Ford Foundation Company తరఫున ఒక ఆయన వచ్చి చూసి రాష్ట్రంలో వున్నటువంటి వ్యవసాయ సంస్కరణలు, చట్టాలు, విధానాలు కూడా

చూసి ఒక పెద్ద report యిచ్చారని ఆ report లో స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విషయంలో శ్రద్ధ తీసికోవడం లేదని Planning Commission చెప్పి నటువంటి దాన్ని అమలు జరుపడానికి శ్రద్ధ తీసికోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి శ్రద్ధ తీసికోలేదని చెప్పాడు కేంద్ర ప్రభుత్వంచేత నియమింపబడిన ఒక Ford foundation వ్యక్తే యిటువంటి మాట చెపితే రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని కూడా ఆ report తప్పు అని చెప్పి విమర్శించడానికి Planning Commission కు వారి అభిప్రాయాలను పంపినట్లుగా పత్రికల్లో నేను చూసింది ఎంతవరకూ నిజమో నాకు తెలియదు ఏమైనప్పటికి మన అనుభవంలో చెప్పాలంటే ప్రభుత్వం ఎంతమందికి రక్షణ కలుగజేస్తోంది 49 లో తలపెట్టినప్పుడు ఎంతమందికి రక్షణ కలుగజేయడం జరిగింది. ఈనాడు ఎంతమందికి రక్షణ కలుగజేస్తుంది. అసలు ఎంతమంది వున్నారు ఏమైనాసరే ఈనాడు క్రొత్తగా చట్టాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా లేదా అని నేను అడుగుతున్నాను ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వానికి వెనుక వున్నటువంటి కాంగ్రెసు committee లు యే తీర్మానాలు చేస్తున్నాయి వారి ఉద్దేశం ఏమిటి. వారు అమలు జరపాలి. అమలు జరుపడానికి ముందుగా వస్తోంది లేకపోతే యేదో చెప్పి మాటలతో వెనక్కు పొమ్మంటున్నారు అనేది స్పష్టంగా ఆలోచించాలి. అది లేకుండా finalise అయ్యే చట్టాన్ని ఒక సంవత్సరం కాలం పొడిగించమని అంటే మేము ఏదో రైతులకు చేస్తున్నాం అంటే మనలను మనం మోసం చేసుకోవడంతప్ప వేరు కాదు అని అర్థం అవుతోంది ప్రభుత్వాన్ని కోరేది ఒకటి, రెండు సంవత్సరాలు పొడిగిస్తున్నారా అని కాదు సమస్య, మీరు అసలు రాబోయే చట్టాన్ని తీసుకురాబోతున్నారా లేదా ఆ చట్టాన్ని యే రూపంలో చేస్తారు ఎప్పుడు చేస్తారు అనేది ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. యిప్పుడు ఎన్నిసార్లు ఈ చట్టాన్ని పొడిగిస్తారు. యింకా ఎంతకాలం పొడిగిస్తారు. ఎంతకాలం పొడిగించదలచుకొన్నారు. యిదే విధంగా వాయిదా వేయదలచుకొన్నారా అవి చెప్పవలసి వుంది అలా చెప్పినప్పుడు ఈనాడు చెప్పేదానికి అర్థం వుంది యిదివరకు చట్టాన్ని తేవడం ఆలస్యం అయింది కాబట్టి పొడిగించామన్నారు. యిప్పుడు జమీందారీ రద్దు కాలేదు కాబట్టి పొడిగించాలంటున్నారు. ఈ జమీందారీ రద్దు కావాలని సమస్య అనేక అనుభవాలు చెప్పాలంటే చాలా కాలంగా వుంది. మన ప్రభుత్వం విధానాలు యిలా నడిచినంతకాలం ఈ ఈనామ్ను జమీందారీ, ఈనాం జమీందారీ అనండి ఏదో రూపంలో వచ్చి జమీందారీ విధానం యిట్లాగా వుంటుంది, కాబట్టి ఈ కారణం మాత్రం చెప్పకుండా అసలు tenants protection చట్టాన్ని తీసుకువస్తామనే ఉద్దేశంతో స్పష్టంగా చెప్పమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :—అధ్యక్షా ! ఈ చర్చల్లో గౌరవసభ్యులు అనేకం మాట్లాడారు. క్రొత్త విషయాలు మాత్రం ఏమీ చెప్పలేదు. ఈ amendment అయితే తప్పకుండా అవసరం అనే భావం మాత్రం వెలిబుచ్చారు. అయితే యిప్పుడు మనం చర్చించేటటువంటిది ఏవి అయితే వున్నాయో ఆ ఎస్టేట్సు taken over ఎస్టేట్సుగా High Court stay order వల్ల మిగిలిపోయిన ఎస్టేట్సు వున్నాయి. దాదాపు 11 వేల ఈరు estates 1963 జూన్‌వరకు తీసికోబడ్డాయి యింకా తీసికో

వలసిన 163 estates మాత్రం various stages లో వున్నాయి And most of them are covered by stay orders. 57 states మాత్రం notified చేసినవి. ఈ కార్యక్రమం అంతా యింకో సంవత్సరంలో పూర్తికావచ్చు అని Board of Revenue వారు చెప్పడం జరిగింది గత సంవత్సరం extention తీసికొన్నప్పుడు మరి ఆ తేదీవరకు లెక్క చేసినట్లయితే దాదాపు 204 estates తీసికోవడం జరిగింది. మరో 107 estates అప్పుడు notify చేయడం జరిగింది· దాన్ని అనుసరించి కార్యక్రమం ముందుకు పోతోంది కనుక ఒక సంవత్సరంలో మిగతా estates ను కూడా తీసుకురావడం జరుగుతుంది. ఆ విధంగా చేసినట్లయితే tenants కు protection యివ్వబడుతుంది అని మనవిచేస్తున్నాను శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు దీన్ని 1967 వరకూ పొడిగిస్తే బాగుంటుందని amendment యిచ్చినారు మరి 1967 వరకూ పొడిగించిన దాంట్లో High Court stay orders ఏమైన vacate కాకపోయి నట్లయితే మళ్లీ యింకో సంవత్సరం పొడిగించవలసిన అవసరం వస్తుందేమో కనుక వారి amendment ఒప్పుకోడానికి నాకు అభ్యంతరం ఏమిలేదు. ఈ 1966-67 amendment తెచ్చినట్లయితే రెండు సంవత్సరాలలో మిగిలిన estates ఏవయితే వున్నాయో వాటిని అన్నింటిని taken over చేయడానికి అవకాశం వుంటుంది ఏవి అయితే మిగిలిపోయి వున్నాయో వాటి అన్నింటిని take up చేయడానికి దాన్ని అనుసరించి అక్కడ cultivating tenants ఎవరు అయితే వున్నారో వారికి protection వస్తుంది. మనం ఈ amendment తెచ్చినట్లయితే అక్కడ land holders వారివి తప్పించే చర్య తీసికోడానికి అవకాశం వుండదు గనుక దీంట్లో అభిప్రాయబేధాలు మాత్రం ఎవరికి లేవు. ఈ amendment స్వీకరించాలని మనవిచేస్తున్నాను అయితే Tenancy Act కు దీనికి సంబంధం ఏమి లేదు. ఆ Tenancy Act యిదివరకు Select Committee కి వెళ్ళింది ఆ Select Committee నుంచి Regional Committee కి వెళ్ళింది ఆ Regional Committee వారు కొన్ని సూచనలు చేశారు అవి పరిశీలనలో వున్నాయని చెప్పి మనవి చేస్తున్నాను.

Mr Deputy Speaker The question is

"That the Andhra Pradesh (Andhra Area) Tenants and Ryots Protection (Amendment) Bill , 1965, be read a first time."

The motion was adopted.

Sri N Ramachandra Reddy Sir, I beg to move.

"That the Andhra Pradesh (Andhra Area) Tenants and Ryots Protection (Amendment) Bill, 1965, be read a second time."

Mr. Deputy Speaker:— The question is

"That the Andhra Pradesh (Andhra Area) Tenants and Ryots Protection (Amendment) Bill 1965, be read a second time."

The motion was adopted.

Clause 2

Sri Vavilala Gopalakrishnayya :— Sir, I beg to move.

'That in clause 2 for the figure '1966' substitute the figure '1967'

Mr Deputy Speaker:— Amendment moved.

Pause

Mr Deputy Speaker :— The question is :

"That in clause 2 for the figure '1966' substitute the figure '1967'

The amendment was adopted.

Mr Deputy Speaker :— The question is :

"That Clause 2, as amended, do stand part of the Bill.

The motion was adopted.

Clause 2, as amended, was added to the Bill.

Clause 1 & Preamble.

Mr. Deputy Speaker :— The question is :

"That Clause 1 and Preamble do stand part of the Bill "

The motion was adopted.

Clause 1 and Preamble were added to the Bill.

Sri N. Ramachandra Reddy :— Sir, I beg to move :

"That the Andhra Pradesh (Andhra Area) Tenants and Ryots Protecton (Amendment) Bill, 1965, be read a third time."

Mr Deputy Speaker :—Motion moved

(Pause)

Mr. Deputy Speaker .— The question is :

"That the Andhra Pradesh (Andhra Area) Tenants and Ryots Protection (Amendment) Bill, 1965, be read a third time."

The motion was adopted.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ సర్వేశ్వరరావు — యిందాక చెప్పిన దాంట్లో కౌలుదారి రైతులు సవరణ చిత్తు చట్టం అన్నారు తరువాత దీంట్లో ఆంధ్రప్రదేశ్ మద్యపాన నిషేధ చిత్తు చట్టం అని వుంది మరి entertainment చట్టం అంటున్నారు

Mr Deputy Speaker — Please see the agenda.

శ్రీ ఎ సర్వేశ్వరరావు — తెలుగుకు ప్రాముఖ్యత వచ్చింది అన్నారని తెలుగే చదువుతున్నాను ఈమధ్య.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — ప్రాముఖ్యత వుందిగాని, యింకా Official Language కాలేదు కాదాండి.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH ENTERTAINMENTS TAX (AMENDMENT) BILL, 1965.

Sri N Ramachandra Reddy—Sir, I beg to move :

"That the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1965, be read a first time"

Mr. Deputy Speaker —Motion moved.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—ఈ Entertainment Tax విషయంలో తెలంగాణా ప్రాంతంలోనూ, ఆంధ్రా ప్రాంతంలోనూ కొన్ని వ్యత్యాసాలు వున్నాయి కనుక ఆ వ్యత్యాసాలను సవరించి uniformity తీసుకురావడానికి ఉద్దేశించబడింది. కేవలం Uniformity యేకాదు. కొంత enhance చేయడానికి కూడా ఈబిల్లు ఉద్దేశించబడింది అయితే ఈ బిల్లు వున్న రేట్లను revise చేయడానికి గాని enhance చేయడానికిగాని, Uniformity తీసుకురావడానికిగాని ఉపకరిస్తుంది. ఇదివరకు సికిందరాబాదు కంటోన్మెంటు బోర్డువారు ఆ area లో entertainment tax వసూలు చేసుకుంటున్నారు. కాని దాన్ని మరల సవరించి ప్రభుత్వమే వసూలుచేసి, 10% మాత్రమే ప్రభుత్వంవుంచుకుని 90% మిగతా లోకల్ బాడీసుకు యిస్తున్న విధంగానే యివ్వడానికి ఏర్పాటుజరిగింది. అయితే యిదివరకువున్న wording లో మాత్రం స్పష్టంగా లేక పోయినందున ఈ 'local authority' అనేదాన్ని ఆవిధంగా సవరించి సికింద్రాబాద్ కంటోన్మెంటు బోర్డువారికి classification యివ్వడానికికూడా దీంట్లో ఉద్దేశించబడింది. ఇదివరకువున్న చట్టములో entertainment tax ను stamps ద్వారా వసూలుచేయడం జరుగుతూ వుండేది. దాన్ని తీసివేసి ప్రస్తుతం అమలులోవున్న cash transactions విధానాన్ని regularise చేసుకోడానికి కూడా యిందులో నమోదుచేయబడింది ఇదీగాక contravention అనేది ఒక ముఖ్యమైన సమస్య ఇప్పుడు అమలులో వున్న చట్టానికి అక్కడక్కడ contraventions జరుగుతున్నాయి. కనుక వున్న provisions ను contravene చేస్తున్నవారికి తగిన penalties విధించడానికి కూడా యిందులో ఏర్పాటుచేసినాము అదివరకు వున్న చట్టంలో 500 రూపాయలవరకూ penalty వేయవచ్చుఅని ఉన్నది ఇప్పుడు దాన్ని 1000 రూపాయల వరకూ

enhance చేయడానికి వుద్దేశించినాము. ఆ విధంగా ఎక్కువ penalty విధించినట్లయితే చట్టం ఉల్లంఘన చేసేవాళ్ళకు ఎక్కువ penalty levy చేసినట్లయితే, ఉల్లంఘన జరుగదు. మనకు income కూడా హెచ్చుగా రావడానికి అవకాశం ఉంటుంది. కొంత మంది taxes evade చేయడానికి ప్రయత్నించేస్తూ ఉంటారు. Returns కూడా సరిగ్గా యివ్వకుండా అటువంటి ప్రయత్నాలు చేస్తూవుంటారు. అటువంటప్పుడు వాటిని అరికట్టడంకోసం compound fees కానివ్వండి, లేకుండా levy of fine గానివ్వండి enhance చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

శ్రీ ఎ సర్వేశ్వరరావు.—ఈ వినోదపు పన్ను సవరణ బిల్లులో కొన్ని కొన్ని మంచి లక్షణాలే కనిపిస్తున్నాయి. ఆ మంచి లక్షణాలతో ఏకీభవిస్తూ, ఆ మిగతా ఒకటి రెండుకొంత నష్టదాయకంగా వున్నాయి కనుక వాటికి సంబంధించినంత వరకూ నాతో ఏకీభవిస్తే బాగుంటుందని ప్ర ప్రథమంగా నేను ఒక సూచన చేస్తున్నాను. ఇప్పుడు మనకు stamps పద్ధతి వల్ల security press ఈ stamps కు ఖర్చుచేసే డబ్బు చాలా ఎక్కువగా అవుతోంది; Foreign exchange కి యిబ్బంది కలుగుతోంది అని ఈ stamps పద్ధతి తీసేశారు cash తీసుకుంటున్నారు. ఈ stamps అంటించకుండా ఉండడమనేది చాలా బాగానేవుంది. రెండో సూచన కొందరు rules violate చేస్తున్నారు; Tickets అమ్మకం విషయంలో, దానిమీద పన్నువసూలు చేయడం విషయంలో కొంత అన్యాయంజరుగుతున్నది; దానికి deterent గా వుండాలన్నట్లయితే penalty 500 నుండి 1000 రూపాయల వరకూ విధించే సూచనకూడా చేశారు Penalty విధించవచ్చును గాని, కొంచెం ఆలోచన కూడా దీంట్లోచేయవలసి వస్తుంది. ఎక్కువ penalty విధించినట్టయితే అది deterent గా వుంటుందనేది ఒక రకంగా బాగానేకనిపిస్తుంది కాని ఎక్కువ penalty వేసినట్లయితే అక్కడవున్న officials, ఆ violateచేసేవాళ్ళు యిద్దరూ compromiseఅయిపోవడానికి కూడా అవకాశంవున్నది Deterent గా వుండాలి, గవర్నమెంటుకు ఎక్కువ డబ్బు రావాలి; ఆ డబ్బు పోకూడదు అనే point లో మాత్రంమాకూ ఏకీభావమే. కాని ఎప్పుడైతేమీరు penalty ఎక్కువ వెస్తున్నారో అప్పుడు ప్రభుత్వానికి ఆ డబ్బు రాకుండా పోతుంది. Offence చేసినవాళ్ళు దాన్ని అరికట్టడానికి ఏర్పరచబడిన వాళ్ళు, యిద్దరూ కలసి compromise అయినట్లయితే ఆ మాత్రం డబ్బుకూడా రాకుండాపోతుంది ఆ aspect లో కూడా కొంచెం ఆలోచించవలసి వస్తుంది తర్వాత యిందులో local authorities నిర్వచనం క్రిందకు Cantonment Board ను కూడా తీసుకురావాలనేది ఈ సవరణయొక్క ఉద్దేశ్యం అదికూడా బాగానేవుంది. ఇక మిగతా విషయాలు చూసినప్పుడు ఈ entertainment tax విషయంలో తెలంగాణాలోనూ, ఆంధ్రాలోనూ వ్యత్యాసాలు ఉన్నాయి అందుచేత ఆ సమానత్వం అనేది extend చేస్తాంఅని చెబుతున్నారు అయితే దీనివల్ల తెలంగాణాలో ఎంతడబ్బు అదనంగావస్తుందని ఆశిస్తున్నారు? percentage కొంతపెంచుతాము అంటున్నారు. ఆంధ్రాకు సంబంధించినంతవరకూ 20% నుండి $33\frac{1}{3}$% వరకూ వున్నదనీ,— తెలంగాణా ప్రాంతంలో $16\frac{2}{3}$% నుండి $33\frac{1}{3}$% వరకూ వున్నదనీ చెబుతున్నారు. అందులో కొంత వ్యత్యాసం కనిపిస్తున్నమాట వాస్తవమే, అయితే, తెలంగాణాకు సంబంధించినంత వరకూ ఆ వ్యత్యాసాన్ని పోగొట్టడం కోసం అధికంగా పన్ను

పెంచినట్లయితే, ఉన్న రేటును enhance చేసినట్లయితే ఎంత డబ్బువస్తుంది అనేది ఒక ప్రశ్న. Comparative గా చూసినట్లయితే చాలాతక్కువ వచ్చే అవకాశంవుంది. అయితే ఒకటికూడా యిందులో మనం గమనించాలి ఇది common manకు కావలసినటువంటి వినోదం ఈ వినోదం పన్ను మనం పెంచినట్లయితే కొంత యిబ్బంది పడేఅవకాశంకూడవుంది. ఈనాడు మామూలు ప్రజానీకం సంతోషించ గలిగిందీ, గర్వపడేదీ, అనుభవించ దగ్గదీ ఏదైనా ఉన్నట్లయితే యిదొక్కటే కనిపిస్తోంది. తిండికి సరిగా నోచుకోలేదు, గుడ్డకు నోచుకోలేదు, యింటికినోచుకోలేదు. Necessities కే వాడికి ఏమీ ఆధారంలేనప్పుడు laxuries విషయం చెప్పనక్కరలేదు. వాడేదైనా సంతోషపడదలచుకుంటే ఒకటే ఆధారం, ఒకటే సోర్సు అది ఒక్క సినిమా లాంటిదన్నమాట. అక్కడికే పోతాడు అందులో రాజుగారిని చూసి రాజుగారిననుకుంటాడు మంత్రిగారిని చూసి మంత్రిగారిననుకుంటాడు, అందులోవున్న సుందరమైన భవనాలను చూసి ఆహా! ఈభవనం ఎంత బావుంది! దీంట్లోనేను కాపురమున్నట్లయితే ఎంత బాగుండును! అనుకుంటాడు ఉద్యానవనాన్ని చూస్తాడు, నా యిల్లు ఈ ఉద్యానవనంలో వుంటే ఎంతో బాగుండును కదాఅని ఒక dream land ను create చేసుకుని అమితమైన ఆనందం పొందుతాడు కనీసం అటువంటి ఆనందం, ఖర్చు కావి ఆనందం తాత్కాలికంగా పొందడానికి కూడా ఈ పన్ను పెంచినట్లయితే ఆ ఒక అవకాశంకూడా వాడికి లేకుండాపోతుంది. కనుక ఏది యివ్వలేకపోయినా కనీసం తాత్కాలికంగానైనా ఒక వ్యక్తిని కొన్ని నిముషాలపాటు - వాడిని రాజునుకానివ్వండి, మంత్రిని కానివ్వండి, ఒక మిలియనీరును కానివ్వండి, ఆ ఆనందం వాడిని పొందనివ్వండి. ఈ రేట్లు పెంచి అతని తాత్కాలిక ఆనందానికి అడ్డు రావద్దనీ, ఈ enhanced rates ను గురించి మరొకసారి ఆలోచించ వలసిందనీ కోరుతున్నాను అదీ కాకుండా 10% స్థానిక సంస్థలకు పోతుందంటున్నారు. ఈ విషయమై రెవిన్యూ మినిష్టరుగారు ఈ విషయం కొంచెం ఆలోచించ వలసివస్తుంది. స్థానిక సంస్థలకు యివ్వడం బాగానేవుంది 90 పాళ్లు స్థానిక సంస్థలకు యిస్తామంటున్నారు 10 పాళ్లు collection charges క్రింద తీసుకుంటున్నామంటున్నారు. నిజంగా 10%శాతమే తీసుకుంటున్నారా అంటే-మేము జాగ్రత్తగా లెక్కవేశాం, నయాపైసతో లెక్కవేశాం, collection charges 10% అవుతుంది' అనీ గట్టిక్కువ సమాధానం చెప్పేస్తారు ఎలాగూ Sales Tax Department వారే ఈ పన్నువసూలు చేస్తారు. ప్రత్యేకమైన సిబ్బంది వెయ్యవలసిన అవసరంలేదు అంచేత ఆ 10% కూడా ఆ మునిసిపాలిటీలకుగాని, స్థానిక సంస్థలకుగాని యిస్తే బాగుంటుంది. ఒక చేత్తో తీసుకోవడం, మరో చేత్తో యివ్వడం కనిపిస్తుంది తప్ప మరేంలేదు. ఏదో credit debit అంటూ కాగితాలు చెడగొట్టడం. అనవసరంగా adjustment చేసుకోవడం, అవసరమైతే reconcile చేసుకోవడం ఈ బాధలు తప్ప యిందులో వచ్చేదిఏమీలేదు. స్థానిక సంస్థలకు సహాయం చేయాలనేది మన ఉద్దేశ్యం. వాటికి వనరులు చాలా తక్కువగావున్నది అనే principle మనం ఒప్పుకుంటున్నాం. వాళ్ల అవసరాలను కూడా తెలుసుకుంటున్నాం. కనుక మొత్తంగా వచ్చిన డబ్బును స్థానిక సంస్థలకు యిచ్చినా ఏమీ ప్రమాదంలేదు కనుక entertainment tax వల్ల వచ్చే మొత్తండబ్బు అంతా స్థానిక సంస్థలకు యివ్వమనీ, అలా యిచ్చినట్లయితే బాగుంటుందనీ, ప్రత్యేకంగా

యిది departmental adjustment తప్ప మరేమీకాదని ఆ విధంగా వారికి ఒకదారి చూపించమనీ, వారినే officialగా ఒక amendment తెమ్మనికోరుతూ విరమిస్తున్నాను

శ్రీ పి రాజగోపాలనాయుడు —అధ్యక్షా, అనుకొన్నట్లుగా plan ప్రకారమే ఈ taxes enhance చేయడంలో ఇది ఒక భాగము అనుకొంటాను. ఈలాగె, taxes enhance చేసేభారం అంతా శ్రీ రామచంద్రారెడ్డిగారిమీద పడడం దురదృష్టం It is a tax on leisure గా కన్పడుతుంది ఆవిషయం మరలచెప్పుతాను. ఏమైనా integration of Acts అనేది చేస్తున్నారు Integration అనేది ఎట్లాజరుగుతున్న దంటె, ఆంధ్ర తెలంగాణా Acts integrate చేస్తున్నామని చెప్పడం, రెండూ integrate చేసినప్పుడు, ఆంధ్రలోకనుక శిస్తు తక్కువగాఉంటె, తెలంగాణాలో ఎక్కువగాఉన్నట్లయితే అక్కడ ఎక్కువగా ఉన్నదని ఆంధ్రలోకూడా దానిని ఎక్కువచేసి uniform చేస్తున్నామని చెప్పడము ఆంధ్రలో ఎక్కువగాఉండి, తెలంగాణాలో తక్కువఉన్నట్లయితే, ఆంధ్రలో ఎక్కువగాఉన్నది కాబట్టి తెలంగాణాలో కూడా శిస్తుఎక్కువచేసి uniformity తీసుకొని వస్తున్నామని చెప్పడము. ఇలాగు జరుగుతున్నది. తక్కువగాఉన్నచోట, ఆతక్కువ level కు uniform గా తీసుకు రావడానికి ప్రభుత్వము ఎన్నడూ ఇష్టపడడంలేదు. ఇప్పుడు ఒక కొత్తపద్ధతిని సృష్టించారు. Uniformity తీసుకురావడమే కాకుండా ఒక enhancement కూడా ఇందులో చేస్తున్నారు అన్నమాట ఒక improvement ప్రభుత్వవిధానంలో కన్పడుతున్నది. ఇంతకుముందు ఎక్కడైతె హెచ్చుగాఉన్నదో, ఆహెచ్చుగా ఉన్నటు వంటి స్థాయికి తక్కువగాఉన్నటువంటి దానినితేవడం, అది అయిపోయినతరువాత ఇప్పుడు improvement ఏమిటంటె, రెండింటినీ ఒకేస్థాయికితెచ్చినా, అంతకంటె హెచ్చుగాపెంచడం చేస్తున్నది ఈపద్ధతి సరిఅయినటువంటిది కాదని నేను చెప్పదలచు కొన్నాను. ప్రభుత్వానికి డబ్బుకావాలన్నప్పుడు, ఎక్కడైతె ఇబ్బందిలేదో, ఎక్కడైతె ఆందోళనరాకుండా ఉంటుందో ఆ sector మీద వేసిపారేయడం అనేది జరుగుతున్నది. Actual గా ఈ tax వల్ల జరగబోయేదేమిటో చూస్తాము. ఈ tax ఎందుకు increase చేస్తున్నారనేది చూడాలి. ఇందులో రెండు, మూడు అంశాలు ఉన్నాయి- (1) films కు సంబంధించి, (2) dramas కు సంబంధించి, తరువాత మూడవది ఇంకొకటికూడా ఉన్నది మొదటిది ఈ films కు సంబంధించి, ఈ films exhibit చేసేవాళ్లుఉన్నారు Cost of exhibition అనేది చాలావిపరీతంగా పెరిగి పోయింది. కనుక నిజంగా హెచ్చించవలసింది వారు ఎందువల్లనంటె electricity charges గాని, advertisement charges గాని, ఇతర charges గాని అన్నీ ఎక్కువఅయిపోతున్నాయి అందువల్ల దానిని హెచ్చించవలసింది ఈ film exhibitors. కాని వారు ఏమీ ఆ cost increase చేయలేదు కాని ప్రభుత్వము increase చేస్తున్నది. ఎవరిమీద increase చేస్తున్నారంటె, 90 percent గా ఉన్న పేదవాళ్ళ మీద increase చేస్తున్నారు. గ్రామాలలోకూడా ఇప్పుడిప్పుడే సినిమాలు వస్తున్నాయి. ఈగ్రామాలలో సామాన్యంగా పేదప్రజలు కష్టపడి పనిచేసుకొంటూ ఏదో కాస్తోకూస్తో సంతోషంగా ఉండడానికి వారు ఈసినిమాలకు వెళ్లుతున్నారు. అందులో చాలామంది, 50 percent కు పైగా నేలమీద కూర్చొనేవాళ్ళే ఉంటారు, అలాంటివాళ్ళమీదకూడా చాలా హెచ్చుచేశారు. అలాగు హెచ్చుచేయడంవలన వారు సినిమాలకు వెళ్ళడానికి

వీలులేకుండా అవుతున్నది. వారు సినిమాలకు వెళ్ళడం మంచిదికాదని ప్రభుత్వం అనుకొన్నట్లయితే అది వేరేవిషయము కాని పేదవారు ఎవరూవెళ్ళడంలేదు. అందరు ఉన్నవాళ్ళె వెళ్ళుతున్నారు అనుకొంటె అదివేరు కాని వాళ్ళు ఇచ్చిన లెక్కలనుబట్టి చూచినట్లయితే 90 percent మంది రూపాయిలోపల చెల్లించి సినిమాలకుపోయేవాళ్లే ఉన్నారని తెలుస్తుంది ఆవిధంగా ఉన్నప్పుడు, వారిమీద యీబరువు చాలాహెచ్చించినారు ఈ హెచ్చించినటువంటిది సామాన్య జనముమీదనే పడుతున్నది ఆవిధంగా వారిని సినిమాలకు వెళ్లడానికి వీలులేకుండా చేస్తున్నారు ఆప్రజలు ఏదోకష్టంచేసుకొని సంపాదించుకొని కాస్త సంతోషం అనుభవిస్తామని అనుకొంటె, అదికూడా వీలులేకుండా చేస్తున్నారని చెప్పవలసియున్నది. ఈ increase కూడా చాలావిపరీతంగా ఉన్నది. పన్నువేయడానికికూడా ఒకక్రమమైన పద్ధతిఉండాలి. ముందు ఎప్పుడో జుట్టు పన్నువేశారట ఆవిధంగా, ఈపన్నులన్నీ వదలివేసి, ఎన్ని తలలు అయితే ఆంధ్రదేశంలో ఉన్నాయో వాటన్నిటికి వేసేటట్లయితే, 3 కోట్లు, 60 లక్షలు రూపాయలు సులభంగా వచ్చేస్తుంది. కాబట్టి ఆవిధంగాఅయితే సులభంగా ఉండేది. కాని ఇన్నిరకాల పన్నులు వేయడంవల్ల ఆజుట్టుపన్నుకంటె ఇది విపరీతంగా కన్పడుతున్నది ఈ entertainment tax సాధ్యమైనంతవరకు తగ్గించాలని చెప్పి ఇతరదేశాలలోకూడా అనుకొంటున్నారు Britain లో దీనిని పూర్తిగా discard చేసినారు అలాగె అమెరికాలోకూడా తీసివేయాలని అనుకొంటున్నారు అమెరికాలో ఒక్కొక్క కార్మికునికి ఒక car ఉన్నదని వింటున్నాము. అలాంటి భాగ్యవంతమైన దేశాలలోకూడా entertainment tax అనేది ఉండకూడదు. సామాన్యప్రజలు చూడాలిఅన్నప్పుడు, ఈ tax అనవసరము, ఇదంతాకూడా మనుష్యునియొక్క జీవితంలో అవసరము. Films చూడడంగాని, dramas చూడడంగాని వాటినిచూచి ఆనందాన్ని అనుభవించడం చాలాఅవసరం అందువల్ల వాళ్ళమీద ఈ tax వేయడం కూడదని చెప్పి progressive దేశాలంతా అనుకొంటున్నప్పుడు, మనదేశంలో ఇంకా దానిని vigorous గా increase చేస్తున్నారు. ఆవిధంగా చేయడంవల్ల film industry కూడా దెబ్బతింటుంది, film exhibitors కూడా దెబ్బతింటారు ఎందుకంటె కొన్నిసినిమాలు close చేయవలసి వస్తుంది. బీహారులో చాలా హెచ్చు జనాభా ఉన్నప్పటికి, అక్కడ entertainment tax ఎక్కువగా ఉండడంవలన, మన రాష్ట్రంలో కంటె అక్కడ సగము theatres కూడా లేవని తెలుస్తున్నది. ఆవిధంగానే ఇతరరాష్ట్రాలలోకూడా. కాని మద్రాసురాష్ట్రంలోను, ఆంధ్రలోను entertainment tax ఉన్నప్పటికీ, అది హెచ్చుగాలేనందువల్ల, ఈరెండురాష్ట్రాలలోను theatres ఎక్కువగా ఉండగలుగుతున్నాయి. కాని ఈవిధంగా హెచ్చుచేసినట్లయితే, చాలా సినిమాలు close చేయడం జరుగుతుంది. మనదేశంలో ఒకస్థిరమైనటువంటి, చాలా విస్తారంగా పెరుగుతున్నటువంటి industry ఏదైనా ఉన్నదంటె అది ఈ industry యే ఈ tax ను హెచ్చుచేయడంవలన అది మూడురకాలుగా దెబ్బతగులుతున్నది Television వచ్చి జర్మనీ మొదలగు ఇతరదేశాలలో ముప్పావుభాగము theatres మూసివేయవలసి వచ్చిందని చెప్పుతున్నారు. మనకు television రానక్కరలేదు. ఈ entertainment tax అనేదే మనకు ఒక television గా వచ్చినట్లు కన్పడుతున్నది. అందువల్ల దీనిని జాగ్రత్తగా పరిశీలించాలని నేను కోరుతున్నాను. ఒకవేళ

మరీఎక్కువగా దీనిని increase చేసినప్పటికినీ, దానివల్ల వచ్చే collection కూడా చూచుకొన్నట్లయితే మీరు హెచ్చించిన proportion లో అది పెరగదు. అదికూడా తగ్గిపోతుంది. అందువల్ల అసలు industry దెబ్బతినడం, సామాన్యప్రజలకు ఇబ్బంది కలగడం, ప్రభుత్వానికి అనుకొన్నంత లాభము రాకపోవడము జరుగుతుంది. కనుక దీనివల్ల లాభము ఏమిఉన్నది: వీలైనంతవరకు దానిని తగు level లోనె తీసుకురావాలి రెండవది ఈ dramas మీదను, ఈ music మీదనుకూడా ఈ entertainment tax తీసుకొని వస్తారు. ఇప్పుడు ఈ సినిమాలదాడివలన, ఈ dramas అంతా ఇదివరకే దెబ్బతినిపోయినాయి ఈనాటక కళారంగాన్ని అభివృద్ధిపరచాలని, Cultural Affairs అని మన అప్పారావుగారితో ఒక Ministry కూడా పెట్టి దానిని ప్రోత్సహించాలని అనుకొంటున్నప్పుడు మరల వారిమీద ఈ entertainment tax వేసేటట్లయితే ఆ ఆశయం ఏవిధంగా నెరవేరుతుందో అర్థంకావడంలేదు. ఏదో అన్నమాచారి కీర్తనలు, త్యాగరాజకీర్తనలు చెప్పి తద్వారా కొంతడబ్బు సంపాదించి music కళాశాలో ఏదైనాపెట్టి, ఆవిధంగా ఆకళను అభివృద్ధిచేసుకొందామనుకొంటె, దానిమీద మీరు ఈ entertainment tax వేసేటట్లయితే ఈనాటకకళను మీరు ఏరీతిగా రక్షించగలుగుతారని అడుగుతున్నాను కనీసం అప్పారావుగారు ప్రక్కనే ఉన్నారు కాబట్టి వారైనా రివిన్యూమంత్రిగారికి చెప్పి వాటిమీదనైనా exemption ఇప్పించేటట్లుచేస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి: — అధ్యక్షా, ఈ వినోదపు పన్ను సవరణ చట్టం మన ముందుకు వచ్చింది. రాజగోపాల్ నాయుడుగారు అన్న ప్రకారం ఈ రెవెన్యూ మంత్రిగారికి ఆంధ్రలో, తెలంగాణాలో ఉన్న చట్టాలు అన్ని క్రోడీకరించే బాధ్యత యిచ్చుటవల్ల ఆ పాపం అంతా వారే కట్టుకుంటున్నారని చెప్పగలుగుతాను. ఈ తెలంగాణా ప్రాంతంలో ఏదైనా పన్ను తక్కువ ఉండి, ఆంధ్రప్రాంతంలో ఎక్కువ ఉంటే అది ఇక్కడ వర్తింపజేయడం, తెలంగాణాలో ఏదైనా ఎక్కువ ఉంటే ఆంధ్ర ప్రాంతానికి వర్తింపజేయడం ఈ విధంగా వీరు రెవిన్యూ మంత్రిగారైన తరువాత 10, 15 చట్టాలు తెచ్చి యీ పాపం అంతా వారు కట్టుకొంటున్నారని చెబుతున్నాను. తెలంగాణా వెనుకబడిన ప్రాంతం; యీ ప్రాంతం యొక్క హక్కులు రక్షించేందుకు ప్రత్యేకంగా ప్రాంతీయ కమిటీ ఒకటి ఉన్నది. ఆంధ్ర ప్రాంతంలో ఎకరం భూమి అమ్మితే 10 వేల రూపాయలు వస్తాయి. ఈ ప్రాంతంలో ఒక ఎకరం అమ్మితే 100 రూపాయలుకూడా రాని భూములున్నాయి. అక్కడ water sources ఎక్కువ, సారవంతమైన భూములు, చాల అభివృద్ధికరమైన ప్రాంతం. అటువంటి ప్రాంతంలో ఉన్నపన్నుతెచ్చి ఇక్కడ వేస్తున్నారు. తెలంగాణాలో ఇప్పుడు వినోదపు పన్ను 16% ఉన్నది. అది ఒక్కసారి 33% డబుల్ చేయ బోతున్నారు. ఇక్కడ Film Exhibitors Association వారు ఒక మెమోరాండం ఇచ్చారు అది చూచిన తరువాత తెలుస్తోంది. ఈ ఇండస్ట్రి ఎంత ఇబ్బంది పడుతోందో ఇది వరకు తెలియదు. ఇప్పుడు చాల విషయాలు మనముందుకు వచ్చాయి. ఆవన్నీ పరిశీలించి మనం చట్టాన్ని తయారు చేయవలసి యున్నది. ఈ [illegible] స్లాబ్ చేయాలనడం మంచిది కాదు. కనీసం వచ్చే సంవత్సరు వరకైనా [illegible] ప్యాస్ చేయండి. ఇప్పుడు 668 సినిమాథియేటర్లు

యజమానులున్నారు. వారి ఇబ్బందులేమిటో, సినిమా చూసేవారియొక్క కష్టాలు మనం పరిశీలించవలసి యున్నది. ఈ విధంగా వినోదపు పన్ను విపరీతంగా పెంచి వేయుటవల్ల సినిమా చూసేవారిమీద మోయరాని భారం పడుతుంది. రు. 1-20 టిక్కెట్టు మీద 20 పైసలు వినోదపు పన్నుకు పోతే 1 రూపాయి థియేటర్ ప్రొప్రయిటర్సుకు పోతుంది. ఇప్పుడు ఆ వినోదపు పన్ను 35 పైసలకు పెంచుతున్నారు. 15 పైసలు ఇంకా పెరుగుతోంది. నూటికి 90 వంతులు ఈ తక్కువ టిక్కెట్టు వాటినుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది అటువంటి ప్రజానీకం మీద ఇంకా మోయరాని భారం పడుతోంది. అంతకు పై టిక్కెట్టు మీద 45 పైసలు వరకు పెరుగుతోంది. ఇవన్నీ మనం పరిశీలించి చట్టం తయారు చేయవలసియున్నది. సినీమా చూసేవారి మీద ఎలాంటి ప్రభావం పడుతుందో, థియేటర్సు యజమానుల మీద ఎటువంటి ప్రభావం పడుతుందో, ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుందో ఇవన్నీ చూడాలి. అది చూడకుండ 8 రోజుల క్రిందట యీ బిల్లు ప్రవేశ పెట్టడం, ఈ నాడే first, second and third readings కావాలని ఆదరాబాదరాగా చేయడం సరైనది కాదు ఒక సెలెక్టు కమిటీనివేసి వారి పరిశీలనకు ఈ బిల్లును పంపి, ఆ సాధక బాధకాలన్ని దృష్టియందుంచుకొని నవంబరులో ప్యాస్ చేయడం మంచిది ఇప్పుడు ఆదరా బాదరాగా చేస్తే బాగుండదు కనుక ఇప్పుడైనా మంత్రిగారు ఆలోచించి దీనికి సెలెక్టు కమిటీకి పంపాలని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—అధ్యక్షా, ఈ Entertainment tax ఏదో విధంగా పెంచడం అనేది మన పద్ధతిగా ఉన్నది అసలు గవర్నమెంటు ఒకసారి వెనక్కు తిరిగి ఆలోచించుకోవాలి. 1957 నుంచి 66 వరకు entertainment taxయొక్క income చూస్తే మనంవేస్తున్న పన్నులఫలితం ఏమవుతోందో తెలుస్తుంది. 1957-58 లో 133 లక్షలు వచ్చింది, తరువాత వరుసగా 105 లక్షలు, 204 లక్షలు, 262 లక్షలు; 203 లక్షలు; 232 లక్షలు; 1963-64 లో 141 లక్షలకు దిగింది; 1964-65 లో 149 లక్షలు; 65-66 లో 157 లక్షలు వచ్చింది. దీని అర్థం ఏమంటే మనం పన్నులు వేస్తున్నకొద్దీ avoidance-తప్పించుకొనడం ఎక్కువగుతోందనిగాని లేక జనం ఆనంద వినోదాలు మానుతున్నారనేది గాని స్పష్టంగా ఈ లెక్కలవలన తేలుతోంది ఈ సినిమాలు వచ్చిన తరువాత నాటకాలు ఆడేవారు తగ్గిపోయారు. కొద్ది టిక్కెట్టుతో సినిమాచూడ వచ్చును. ఎక్కువ టికెట్టు పెట్టితేగాని రు.1-8-0 కు తక్కువ ఉండదు—నాటకాలు చూసే అవకాశం ఉండదు దానిని ఇంకా ఇప్పుడు పెంచబోతున్నారు. దానివల్ల నాటకాలు చూచేవారు తగ్గిపోతున్నారు నాటకాలు పోతే ఆ కళయే విచ్ఛిన్నమైపోతుంది మనుషులకు హృదయానందం కలిగించేందుకు వినోదం కావాలి. అందు కోసం నాటకాలకు. సినిమాలకు వెళ్తుంటారు ఆ ప్రదర్శనాలు ఎంత తక్కువ డబ్బుతో చూడగలిగితే అంత ఎక్కువ మంది వెళ్లి చూస్తారు ఇప్పుడు మనకు Cultural Affairs Ministerగారున్నారు. వారు దీనినిగురించి ఏమి సలహాయిస్తున్నారు? మూడు శాఖలు అకాడమీలున్నవి. వారు ఏమీ సలహా ఇచ్చారు వారిని అప్పాయింట్ చేయడమేగాని వారు ఏమి సలహా యిస్తున్నారో వినడంలేదు. Entertainment tax గురించి వారిని అడిగితే ప్రభుత్వం ఏమి చెప్పిందంటే—మీరు నాటకాలు వేసినప్పుడు

వినోదపు పన్ను మినహాయిస్తామన్నారు. ఆ విధంగా రూల్సు ఉంటే అవి ఎవరికి అప్లయి అవుతాయో తెలియదు. ఎందుకంటే ఆ రూలు జనరల్‌గా అందరికి వర్తింప జేయడం లేదు. ఆ రూల్సు 63 లో చేశారు. అందులో ఉన్నది. Entertainment tax—exemption of music. dance performance as well as dramatic performance by approved registered Sabhas మళ్లీ తరువాత clarification of dramas and approved Sabhas అంటే ఏమిటో ఆర్డరు ఇస్యూ చేశారు. మళ్లీ ఏదైనా అనుమానం వస్తే మళ్లీ clarification ఇస్తామంటారు అది తేల్చే లోపల నాటకం అయిపోతుంది, tax వసూలు చేయడం జరుగుతుంది, అంతా అయిన తరువాత ఆ నాటకం exempt చేశాము గనుక exemption ఇచ్చాము అంటారు. ఆ విధంగా clarification రాకుండ వసూలు చేసిన డబ్బు వారినే ఉంచుకోమంటారు. అది ప్రేక్షకులకు నష్టం. ముందుగానే నాటకం వేసేటప్పుడే ఆ tax ప్రేక్షకులకు లేకుండా చెస్తే తక్కువ ధరకు చూడవచ్చును. గాని ఆ పరిస్థితి లేదు. ఈ యాక్టు ప్రకారం మనం ఇంకా వినోదపు పన్ను పెంచుతున్నాము. 35% రు. 1-8-0 లోపు టిక్కెట్టుకు 45% రు. 1-8-0 పై టిక్కెట్టు చేస్తున్నాం ఈ విధంగా పెంచుతూ పోవడంలో ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తోంది? ఈ డబ్బు మ్యునిసిపాలిటీలకు పంచాయితీలకు పోతుంది. 90% వరకు వారికి పోతుంది, 10% ప్రభుత్వానికి వస్తుంది. ఆ 10% collection charges కు పోతుంది తప్ప ఏమి మిగలదు. Stamps అంటించే పద్ధతి ఎత్తి వేస్తున్నామన్నారు. దాని ఫలితం ఏమవుతుంది? టిక్కెట్లు ఎక్కువే ప్రింట్ చేస్తారు. టేక్సు క్రింద కొద్ది అమౌంటు మాత్రమే ఇస్తారు. ప్రేక్షకుడి మీద మాత్రం భారం పడుతుంది గాని ప్రభుత్వానికి income రాదు ప్రేక్షకుడి మీద పన్ను వేయడమనేది జరుగుతుంది. ఇది మార్చుకోవాలంటే దూరదృష్టితో ఆలోచించాలి. నాటక సమాజాలకు కొన్నింటికి exempt చేస్తామన్నారు. కాని నాటకాలను encourage చేయవలసిన అవసరం ఉన్నది. అందువల్ల యమ్. ఆర్. అప్పారావుగారు రికమెండ్ చేసి రెవిన్యూ డిపార్టుమెంటు నుండి నాటకాలు తీసివేయిస్తే బాగుంటుంది. ఇవన్నీ పునరాలోచించేందుకు తాత్కాలికంగా ఇప్పుడు దీనిని ఉపసంహరించుకుంటే తరువాత ఏమి చేయాలో ఆలోచించు కోవచ్చునని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, ఈ రోజు మన సమాజంలో ప్రతివారు అన్నం లేకుండా అయినా ఉంటారుగాని, సినిమాకు పోకుండా ఉండాలంటే చాలా కష్టంగా ఉన్నది. లేబర్ ఉదయంనుండి సాయంత్రందాకా కష్టపడి పనిచేసిన శ్రమ కష్టం తీరటానికి ఆ రాత్రి సినిమాకో నాటకానికో పోయే పరిస్థితి యీనాడు ఉన్నది. అతడు సినిమాకో, నాటకానికో పోతే అతని శ్రమ, కష్టము తగ్గిపోయే పరిస్థితి అతనికికలిగే పరిస్థితిలో మనం వినోదంమీద పన్ను వేస్తున్నాము వినోదంమీద పన్ను వేయడమంటే అతడి సంపాదనమీదకూడ పన్ను వేస్తున్నాము అన్నమాట. సినిమాకు వెళ్లటం ద్వారా తాను తినే తిండిలో కొంత కోత పెట్టుకోవలసి వస్తున్నదన్నమాట. ఇప్పుడు వినోదపుపన్ను పెంచినందువల్ల అతనికి మరింత భారమవుతుంది. ఇప్పుడున్న పరిస్థితులదృష్ట్యా యీ వినోదపు పన్ను అతని లివింగుకు సంబంధించినది అన్నది మరచి పోకూడదు. వినోదపన్ను విధించేటప్పుడు ఆయా ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలా,

అభివృద్ధిచెందిన ప్రాంతాలా, అక్కడి ప్రజల ఆదాయం ఎంత అన్నదికూడ గమనించి పన్ను వేయాలి. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతమయిన తెలంగాణా ప్రాంతంలో ఇప్పుడు 16 పర్సెంట్ ఉన్నది 33 పర్సెంట్‌కు అంటే మూడోవంతు పెంచు తున్నాము. 43 పర్సెంట్ వరకుకూడ పెంచే అవకాశం ఉన్నది. వెనుకబడిన ప్రాంతం ఇంకా ఎక్కువ దెబ్బ తినాలంటేనే యీ వినోదపు పన్ను పెంచటం అవుతుం దన్నమాట. అందులో కొంత లోకల్‌బాడీస్‌కు ఇవ్వాలికదా, ఎక్కువ వేయకపోతే ఎట్లా ఇస్తాము అంటారు? వారి ఆదాయం పెంచటానికి వేరే వనరులు, వసతులు కల్పించే విషయం ఆలోచించాలి గాని, యీ మాదిరి పేద ప్రజలు తమ కష్టమును, శ్రమను పోగొట్టుకొనటానికై వెళ్ళే నాటకాలపై, సినిమాలపై వినోదపు పన్ను పెంచి లోకల్‌బాడీస్‌కు ఇస్తామనటం సరిఅయిన విధానం కాదు ఎప్పుడైతే మనం టాక్స్ ఎక్కువ వేస్తామో, అప్పుడు లూప్‌హోల్స్ పెరుగుతాయి ఎవేజన్ ఎక్కువ అవుతుంది, ఎగకొట్టడం ఏవిధంగా చేయాలన్న ఆలోచన జరుగుతుంది ఈ వినోదపు పన్ను ఎగవేయటానికి కొన్ని హాల్స్‌లో గేట్ కలెక్షన్ జరుగుతున్నది. వారు టికెట్ ఇవ్వరు. గేట్స్‌వద్ద డబ్బు వసూలుచేసి పంపిస్తారు. అందువల్ల మనకు రావలసిన టాక్స్ రాదు ఇప్పుడు వినోదపు పన్ను పెంచితే, వారు అన్నిరకాల పెడమార్గాలు, బాక్‌డోర్ మెజర్స్ ఆలోచిస్తారు. మనం పన్ను పెంచుతున్నప్పుడు ఎవేజన్ మెథడ్స్ అరికట్టే ప్రయత్నం చేస్తున్నామాఅంటే లేదు. ఎప్పుడైతే టాక్స్ పెంచుతున్నామో, దాని పర్యవసానము దృష్టిలో పెట్టుకోనప్పుడు దానివి పెంచినందువల్ల లాభంఏమిటి? ఇప్పుడు నూటికి 90 మంది ప్రేక్షకులు రూపాయికి తక్కువ టిక్కెట్‌కువెళ్ళేవారే అయినప్పుడు ఎక్కువ టాక్స్ వేసినందువల్ల ఆ డిపార్ట్‌మెంట్ ఖర్చులకే సరిపోతుంది తప్ప, వేరే లాభంలేదు ఎడ్మినిస్ట్రేటివ్ చార్జెస్, జరుగుతున్న ఎవేజన్ గమనించినపుడు, ఇప్పుడు యీ వినోదపు పన్ను పెంచటానికి వీలులేదు. వినోదపు పన్ను తగ్గిస్తే, ఎక్కువ సినిమా హాలులు కట్టించటానికి వీలుగా ఉంటుంది. సినిమా హాల్స్ సంఖ్య పెరుగు తుంది బీహార్ జనాభా 464 లక్షలు ఉంటే, అక్కడఉన్న సినిమా హాలులు 164 మాత్రమె. అక్కడ ఎక్కువ వినోదపు పన్ను ఉన్నందువల్లనే సినిమాహాల్సు సంఖ్య తగ్గిపోయింది. అందువల్ల ఆ ప్రభుత్వానికి ఆదాయంకూడ ఆ మోతాదులో తగ్గిపోయింది. ఆంధ్ర ప్రదేశ్‌లో పాపులేషన్ 360 లక్షలు. మనకు ఉన్నటువంటి సినిమాహాలులు 668. ఇప్పుడు మనకు ఉన్న వినోదపు పన్ను పెంచకుండా అలాగే ఉంచినట్లయితే ఇంకా హాల్స్ సంఖ్య పెరిగేదానికి అవకాశం ఉంటుంది టాక్స్ పెంచితే హాల్స్ సంఖ్య తగ్గే అవకాశం ఉంది. నష్టంవస్తే ఎవరు వ్యాపారంచేస్తారు? నష్టం వచ్చినపుడు హాల్సు మూసివేసుకొని వెళ్ళిపోతారు. ఆ విధంగా సినిమాహాల్సు మూసివేస్తే, ఆ మేరకు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రాకుండా నష్టం అవుతుంది. అప్పుడు లోకల్‌బాడీస్‌కు ఇప్పుడు ఇస్తున్న మోతాదులోకూడ ఇవ్వలేదు. అందువల్ల వినోదపు పన్ను ఇప్పుడు ఉన్నదే ఉంచటం బాగుంటుంది గాని, పెంచటంవల్ల లాభం లేదని చెబుతున్నాను. గ్రామసీమలలో డ్రామాలు వేయటం పరిపాటి. ఎండాకాలంలో నేర్చుకొని నాటకాలు వేస్తూఉంటారు. వారు ఉల్లాసంగా వేసుకొంటూ ఉంటారు. వారి డ్రామా ఖర్చులు వెళ్ళటానికి కొద్దిగా టిక్కెట్స్‌పెడితే, దానిమీద ప్రభుత్వం వినోదపు పన్ను వేస్తే, ఇక నాటకకళ ఏమి అభివృద్ధి అవుతుంది? ఈ రోజు గ్రామాలలో

ఆ కళావాసన ఉంది. ఇప్పటికి కురుక్షేత్రం, శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకాలు వేసుకొంటూ ఉంటారు. వాటిద్వారా గ్రామీణ ప్రజలు వినోదం పొందుతూఉంటారు; తమ శ్రమ తీర్చుకొంటూ ఉంటారు. ఇప్పుడు నాటకాలపై వినోదపు పన్ను వేస్తే, గ్రామాలలో నాటక కళాభివృద్ధి దెబ్బ కొట్టేటట్లు అవుతుంది. మ్యూజిక్‌పైనకూడ పన్ను వేస్తున్నాము. చక్కగా పాడుతుంటే, విని ఆనందించేదిపోయి, దానిమీద టాక్సువేయటం శోచనీయము. అసలు సంగీతం వినటానికి వెళ్ళేవారు తక్కువ ఉంటారు. దానిపైన పన్నువేయటం సరైనది కాదు. నాటకాలు, సినిమాలు, సంగీతం—ఇవన్నీ ప్రజల నిత్య జీవిత పరిస్థితులలో ముడిపడి ఉన్నది. ఈ నాడు పేద ప్రజలు, లేబర్ రోజంతా కష్టపడిన శ్రమఅంతా నాటకాలు చూసి, సినిమాలు చూసి, సంగీతం విని పోగొట్టుకొంటున్న పరిస్థితి ఉన్నప్పుడు వాటిపై వినోదపుపన్ను పెంచకుండా, ఇప్పుడు ఉన్నదే ఉంచితే బాగుంటుందని చెబుతున్నాను. దీనికి సంబంధించి విషయసేకరణ కావాలంటే, దీనిని సెలక్టు కమిటీకిగాని, పబ్లిక్ ఒపీనియన్‌కుగాని, పంపించినట్లయితే తప్పకుండా—యీ వినోదపు పన్ను పెంచకూడదని రాష్ట్రం మొత్తంగా ప్రజాభిప్రాయం వస్తుంది. అందువల్ల యీ టాక్సు పెంచవద్దని, యీ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె రాజమల్లు (చెన్నూరు):— అధ్యక్షా, మినిస్టరుగారు ప్రవేశపెట్టిన బిల్లును బలపరుస్తూ నేను రెండు మూడు విషయాలు చెప్పదలచుకొన్నాను. ఈ బిల్లులో ముఖ్యంగా పేర్కొన్న బడ్డ విషయాలు ఒకటి మొత్తం State లో uniformity తీసుకురావడం, రెండవది కొద్దిగా tax హెచ్చుచేయడం. రామచంద్రా రెడ్డిగారు సినిమా proprietors ను ఉద్దేశిస్తూ వాళ్ళకు చాలా యిబ్బందులు అవుతున్నాయి. కష్టం అవుతున్నది అని ఎంతో దయగా మాట్లాడినందుకు నాకు విచిత్రంగా ఉన్నది. సినిమాహాలు వారు చెప్పిన figures ఎక్కడివో నాకు తెలియదు, సినిమాహాల్సు తగ్గిపోయినాయని చెపుతున్నారు. నాకు తెలిసినంత వరకు తెలంగాణా area లో సినిమాహాల్స్ ఎక్కువనే అవుతున్నాయి తక్కువ అయినట్లు ఆ figures ఎక్కడ నుంచి చెప్పినారో నాకు అర్థం కావడంలేదు. ఒక విషయం అందరు గమనించవలసి యున్నది. పన్ను వేయవలసిందే. కాని పన్ను వేసేటప్పుడు ప్రభుత్వానికి ఒకవిధమైన అధికారం కూడ ఉండాలిగదా! అంటే క్రమేణా ఎప్పటికప్పుడు సినిమారేట్లు పెంచకుండా ఉండడానికి ప్రభుత్వం ఎప్పుడూ చూస్తూ ఉండాలి. ఇప్పుడూ సినిమారేట్లు ఏవైతే ఉన్నాయో, అందులో లాభంలో వాళ్ళ భాగం ఏదైతే ఉన్నదో ఆ యజమానుల యొక్క భాగం నుండే యింకా ఎక్కువ tax తీసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తే మంచిదిగాని లేకుంటే మనం యిప్పుడు tax పెంచితే automatic గా tickets rates కూడ పెంచుతారు. ఒక మెమొరాండం కూడ యిచ్చినారు. నేను కూడ చూసినాను. tax లు వేసేది ఉంటే మేము tickets rates పెంచుతామని దానిలో వాళ్ళు తెలియపరచినారు. అవి పెంచినప్పుడు మనం వాళ్ళను న్యాయంగా ఏమి అడగలేము, ఎక్కువ లాభాలు సంపాదిస్తున్నారు. ఒక సినిమాహాలు ఉంటే హైదరాబాద్‌లో రెండు సినిమా హాల్స్ కడుతున్నారు. పల్లెటూళ్ళలో కూడ వ్రాకిపోతున్నారు. రోజురోజు ధనవంతులు అయిపోతున్నారు. వాళ్ళ ధనవంతులు అయితే మనకు [illegible] కాని వాళ్ళు [illegible]

ఎక్కువ సంపాదిస్తున్నారో, ఆ సంపాదనలో వాళ్ళ భాగం నుండే tax వేయాలి గాని మళ్ళీ యిది ప్రజల మీద పడకుండా ఉండాలని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న tickets rates వారుకూడ చెప్పినారు ప్రతి సినిమాహాలులో పోలీసులు, గవర్నమెంటు అధికారులు ఉంటారు అందరు ఉన్నప్పటికీ రూపాయి టిక్కెట్ రూపాయిన్నర, 2 రూపాయల ticket రు. 2–8–0 3 రూపాయల ticket రు. 3–8–0 open blackmarket క్రింద నడుస్తుంది. అందరికు తెలుసు ఎవరు ఏమి అనరు. పోలీసు వాళ్ళు ఏమి అనరు. ఎటువంటి పెద్ద గవర్నమెంటు officers పోయినా ఏమి అనరు మేముకూడ పోయి వింటూఉంటాము ఇంత open గా నడుస్తున్నది అరికట్టే వారు లేరు అంటారు. సామాన్య ప్రజలు tickets దొరకక బాధపడుతూ ఉంటారు. 2 రూపాయల tickets తో పోవాలి అనుకొని రెండు రూపాయిలు తీసుకొని పోతే అక్కడ రెండు రూపాయలది రు. 2½, రు. 3, ది రు. 3½, రు. 4, ది 4½ రు లకు auction లో పాట పాడినట్లు పాడుతూ ఉంటారు దానిని అరికట్టాలి, కొంత మంది వాళ్ళ agents ఉంటారు ఆ agents కు ముందే tickets యిచ్చి tickets అయిపోయినాయని చెపుతారు దానితో వారు లాభం సంపాదిస్తున్నారు అందుచేత ఈ పద్ధతి యిలా ఉండకుండా ఏదైతే tax ను హెచ్చింపు చేయబోతున్నామో అది వాళ్ళ profit నుంచి తీసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. ఇది ఒక వేళ general గా ప్రజలకు అదనంగా వేరే tax రాబోతున్నది అంటే తిరిగి ఆలోచించాలి, ఈ బిల్లులో అనేక విషయాలు, చాల మంచి విషయాలు ఉన్నాయి. నేను దీనిని బల పరుస్తున్నాను.

శ్రీ డి. సీతారామయ్య :— అధ్యక్షా, ఈ బిల్లు చూసిన తరువాత గట్టిగా ఒక అభిప్రాయం మాత్రం ఏర్పడుతూ ఉన్నది. చాలవరకు exhibitors కు అనుకూలంగా ఉద్దేశింపబడిన బిల్లు అని నాకు అభిప్రాయం కలుగుతున్నది. ఒకప్రక్క uniformity కావాలి. తెలంగాణా area కు Andhra area కు అని చెపుతూనే exhibitors కు కొంత సహాయపడే రీతిగా ఈ బిల్లు ఉన్నదని నేను అభిప్రాయపడుతున్నాను. ఇదివరకు stamps అమ్మేవారు ఆ stamps అతికించి tickets అమ్మితే ఎన్ని stamps ఉన్నాయో అంతవరకు వసూలుచేసుకునేదానికి వీలుగావుండేది. ఇప్పుడు అలాకాకుండా ఈ stamps పద్ధతినే తీసివేస్తున్నారు తీసివేసి exhibitors ఏవిధంగానా తమయొక్క tickets ను అమ్ముకుంటున్నారో దొంగగా యిప్పుడున్న దానికన్న 10 పట్లు ఎక్కువగా అమ్ముకొని ప్రభుత్వానికి రావలసినటువంటి పైకాన్ని కూడ హానీయకుండా చేసేదానికి యిది ఒక అవకాశం Exhibitors influence క్రింద ఈ బిల్లు తేబడింది. అందువల్ల ఈవిధంగా stamps పద్ధతి రద్దుచేయాలి అని ఈ బిల్లులో ప్రవేశపెట్టబడిందని నేను అభిప్రాయపడుతున్నాను ఈ బిల్లులో exemption limit లేదు. పాతబిల్లులోకూడ లేదనుకొంటి. ఏమాత్రం exemption limit లేదు. 75 పై. పై క్రింద ఉన్నటువంటి ticket పైన వేయవలసిన అవసరం లేదని నేను అభిప్రాయపడుతున్నాను. సాధారణమైన ప్రజలు ప్రభుత్వం సృష్టిస్తున్నటువంటి ఆర్థిక సంక్షోభంవల్లగాని, ఆహార సంక్షోభంవల్లగాని బాధలు పడుతూ, ఆ బాధలు యిచ్చి సినిమాహాలులో కూర్చొని ఆవిధంగానైనా మనోవికాసాలను పొందేవిపోదాము అని పోతూవుంటే వారిపైనకూడ పన్ను వేసేదానికి ఈ ప్రభుత్వం

ప్రయత్నం చేస్తున్నది. ఇది చాల అన్యాయంగా ఉన్నదని నేను అభిప్రాయ పడుతున్నాను. అందువల్ల 75 న. పై. తక్కువ ticket ఉంటే దానిపైన ఎలాంటి పన్ను వేయకుండా ఉండాలని నేనుకోరుతున్నాను Slab 25% అని పెట్టారు. $1\frac{1}{2}$ రూపాయికి క్రిందఉంటే 35% వరకు వేసేదానికి ఈ బిల్లులో ప్రవేశపెట్టబడింది. ఇది చాల అన్యాయంగా ఉన్నది. దానిని two slabs గా split చేయడం అవసరం. $1\frac{1}{2}$ రూపాయికిపైన ఉంటే 45% rate of tax వేయబడుతూ ఉన్నది. అలాకాకుండా $1\frac{1}{2}$ రూపాయినుండి 2 రూపాయలవరకు కొంత, రెండు రూపాయలకుపైన వారికి కావాలంటే 100కి 60 వంతులుకూడ వేసుకోవచ్చు. ఎందుకంటే-ధనం కలిగి నటువంటివారు ఆ box లలోకి, బాల్కనీలోకి వెడుతూఉంటారు కాబట్టి అటువంటి వాళ్ళపైన ఎక్కువగా వేసుకొండి పరవాలేదు కాని జనసామాన్యంపోతూ, కొంటూ వున్నటువంటి చిన్నటిక్కెట్లపైన 35% వరకు వేయడం చాల అన్యాయంగాఉన్నదని నేను అభిప్రాయ పడుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (మిద్దూరు) : అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తూ రెండు విషయాలు చెప్పదలచుకొన్నాను, Section 4లో entertainment tax లో కొన్ని exemptions కోరారు

Provided that in the case of dramatic and music performances, Indian dances and exhibitions of works of art, manufactures, agricultural products or other articles, or any other exhibitions specified by the State Government by general or special order, the entertainments tax shall be paid on each payment for admission to the entertainment at the following rates, namely :

Where such payment (exclusive of the amount of tax)	Rate of tax
(i) is not more than three rupees	One-eighth of such payment
(ii) is more than three rupees but is not more than five rupees	One-fifth of such payment
(iii) is more than five rupees	One-third of such payment

కాని దీనిలో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే sports, matches-where money is collected దీనిపైనకూడ entertainment tax ఉన్నదని నేను అనుకుంటున్నాను. దానికి exemption ఎందుకుగాను యివ్వలేదో అర్థం కాకుండా ఉన్నది. దానిపైన entertainment tax అనేది ఉండకుండా ఉంటే చాలబాగా ఉంటుంది. అలాంటిది యిక్కడ introduce చేయడం చాల అవసరం అని నేను ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. Sports కు బొత్తిగా encouragement లేదు. నానాటికి sports క్షీణదశలో ఉన్నదిగాని అది పెరగడంలేదు. విద్యార్థుల సంఖ్య పెరుగుతూవే ఉన్నదిగాని playgrounds సంఖ్య దినదినానికి తగ్గిపోతూవున్నది. Playgrounds అంతా occupy చేసుకొని పెద్ద పెద్ద మునిసిపాలిటీలలో house sites క్రింద convert చేసి వాటిని House buildings societies కు యిస్తున్నారు. Playgrounds అనేవి పూర్తిగా మటుమాయం అయిపోతున్నాయి. పంచాయితీ సమితి areas లో కూడ play grounds కు provision లేదు ఆసలు

sports అనేవి లేకుండా ఉండడం చాల విచారకరమైన విషయం ప్రతి ఒక city లో అయితే ఏమి, town లో అయితే ఏమి జరుగుతున్నటువంటి cultural exhibitions గాని సినిమా entertainments గాని చూస్తే మనయొక్క cultural standard తెలుస్తుంది కనుక ఇట్లాంటి పరిస్థితులలో sports encourage చేయడం చాల అవసరం Sports కు matches కు exemption యివ్వడం అవసరం, ఇంకో విషయాన్నికూడ నేను ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను Major Panchayats లో లేకపోతే ఎక్కడైనాగాని గ్రామాలలో జరుగుతున్నటువంటి తిరునాళ్ళలో touring talkies పెడితే వాటికికూడ ఎలాంటి entertainment tax లేకుండాచేస్తే బాగా ఉంటుంది ముఖ్యంగా గ్రామీణప్రాంతాలలో ప్రజలు అక్కడికివస్తారు. మేజర్ పంచాయితీలలో touring talkies పెట్టడం చాల అరుదు అలా touring talkies పెట్టుకొన్నప్పుడు వాళ్ళకు entertainment tax బాధ తగ్గిస్తే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు లాభదాయకంగా ఉంటుంది. శివరాత్రి ఉత్సవాలకు, ఉగాది ఉత్సవాలకు, అక్కడక్కడ touring talkies, తిరునాళ్ళు జరిగే చోటల్లా వేస్తూ ఉంటారు. వాటికి కూడ entertainment tax లేకుండాచేస్తే బాగాఉంటుంది ఈ రెండు exemptions ను ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్నికోరుతూ విరమిస్తున్నాను .

శ్రీ తెన్నేటి విశ్వనాధం — అధ్యక్షా, చాలామంది సభ్యులు చెప్పినదానినే మరొకమారు మంత్రిగారి దృష్టికి నేను తీసుకువద్దామనుకుంటున్నాను. ఈ టాక్సు స్ట్రిక్చర్‌ను ఛేంజ్ చేయదలచుకున్నారు. దానిని ఏదయినా సైంటిఫిక్ బేసిస్‌పై చేయదలచుకున్నారా ? ఛేంజ్ చేయదలచుకున్నప్పుడు దానికొరకు సైంటిఫిక్ ఎనాలసిస్ చేయించారా ? ఈ టాక్సేషన్ ఎఫెక్టు-చూసే మనుషుల మీద, ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూట్ చేసే డిస్ట్రిబ్యూటర్స్‌మీద, ఫిల్మ్స్ ప్రొడ్యూస్‌చేసే వారిమీద ఏ రకంగా దీని ఎఫెక్టు వుంటుంది, ఊా సినిమాల లోకేషన్‌ను బట్టి, ఎంతెంత మంది మనుషులు పెడుతున్నారు అనే బేసిస్‌పై లెక్కలేమైనా తయారుజేశారా ? లేక అడ్‌హాక్‌గా, శాసనసభ సమావేశం అయినప్పుడల్లా పన్నులు హెచ్చించడం ఒక కర్తవ్యంగా ఆలోచించి దీనిని హెచ్చు చేస్తున్నారా ? అని నేను ప్రశ్నిస్తున్నాను మంత్రిగారిని, ఎక్కడా, ఏమీ సైంటిఫిక్‌గా ఎనలైజ్ చేసినట్లుగా కనిపించదు యిందులో, యూనిఫార్మిటీ కావాలి, ఏ ప్రాంతములో హెచ్చు వుంటుందో దానిని తగ్గించడం కాకుండా, తక్కువ వున్నచోట తక్కిన ప్రాంతంతోబాటు హెచ్చు చేయడంతప్ప యింకొక పద్ధతి మాత్రం యీ టాక్సేషన్‌కు సంబంధించినంతవరకు ఎక్కడా కనిపించడంలేదు. అసలు ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సు అనేది—సినిమాలపై వెయ్యడం—కొన్నాళ్ల క్రింద ఆరంభమైనది ఎంటర్‌టెయిన్‌మెంటు కొరకు వెళ్ళేవారిలో ఏ తరగతి వారు ఎంతమంది వుంటారు; ఏ తరగతివారిపై ఎంత ఆదాయం వస్తున్నది, యీ టాక్సు ఏ తరగతి వారిపై ఎక్కువ వెయ్యాలి ? వెల్‌ఫేర్ స్టేట్‌లో తక్కువ ఖరీదుకు ఎంటర్‌టెయిన్‌మెంటు పొందే అవకాశం కల్పించాలి అనే విషయాలపై ఏమైనా యీ డిపార్టుమెంటువారు ఎనాలసిస్ తయారుజేశారా ? సైంటిఫిక్ రెవ్యూ చేశారా ? 20 జిల్లాలలో ఎక్కడ సినిమా థియేటర్సు వున్నవి; ఎక్కడ నాటకాలకు సంబంధించి వేదికలున్నవి, మిగిలిన పర్‌ఫార్మెన్స్‌కు సంబంధించి ఏ విధంగా వున్నది అనేటటు వంటి రిపోర్టు ఏమీ కనిపించదు. 20 ని 35 చేద్దామని, 35 ను యింకో అంకె

చేద్దామని అంకెలు మారుస్తూ వుంటే అది నిజంగా లెజిస్లేషన్ అవదు. ఇది ఎవరో డిపార్టుమెంటులో వారు కావాలంటే చేసుకోవడం కాదు. కాఫీ హోటల్ ప్రొప్రైటర్ 'ఇవాళ నుండి కాఫీ ఖరీదు ఎక్కువ చేశాము' అని నల్లబోర్డుపై తెల్లసుద్దతో వ్రాసినట్లుగా ఇక్కడ ఆక్టు పాస్‌చేయడం న్యాయంకాదు. ఇందాక అయ్యపురెడ్డిగారు స్పోర్ట్సుగూర్చి చెప్పారు స్పోర్ట్సు ఎవరికి ఎంటర్‌టెయిన్‌మెంటు? దానిపై వారు ఏమి సంపాదించి బిల్డింగులు కట్టుకుంటున్నారని యీ టాక్సు? మ్యూజిక్‌కు కూడా టాక్సు. కల్చరల్ మినిస్ట్రీ వెంటనే అబాలిష్ చేసెయ్యండి. అలాగే డ్రామా విషయం కూడా. ఇందాక రాజగోపాలనాయుడుగారు చెప్పారు సినిమాలు వచ్చిన తరువాత, సినిమాలకున్న సౌలభ్యం దృష్ట్యా, నాటకాలకు చాలా దెబ్బతగిలింది. నాటకాన్ని ప్రోత్సహించడం కల్చరల్ మినిస్ట్రీయొక్క లక్ష్యం. ఆయన మినిస్టర్ అయిన తరువాతనేకాదు, నాకు 30 సంవత్సరాలుగా తెలుసు, నాటకాలను అభివృద్ధి పరచాలని నాటకాల కంపెనీలను, పెద్ద పెద్ద వారిని చేర్చి డ్రమెటిక్ అసోసియేషన్స్ ఏర్పాటుచేసి, అకాడమీలను ఫార్మ్‌చేసి అధ్యక్షత వహించి ఆయన బాధపడుతూ వుంటే యిటువైపు రామచంద్రారెడ్డిగారు ప్రక్కనేవచ్చి కూర్చుంటూ వున్నా, రామచంద్రారెడ్డిగారు టాక్సులు పెంచుకుంటూ పోతున్నారు. తగ్గించమని చెబుతున్నారా? హెచ్చించమని చెబుతున్నారా వారు వారివద్దకు వెళ్ళి? అందుచేత, దీనికి ఎటువంటి సైంటిఫిక్ డేటాలేదు. పాపులేషన్‌కు సంబంధించి ఎనాలసిస్ లేదు. టాక్సేషన్ ఎఫెక్టు రిగ్రెసివ్‌గా వుందో, ప్రోగ్రెసివ్ వుందో ఆ రకమైన ఎనాలసిస్ కూడా లేదు. టాక్సు హెచ్చు చేస్తున్నామంటే యివన్నీ స్టడీ చేయవలసి వుంటుంది. స్టడీ చేసిన తరువాతనే డిపార్టుమెంటు ఆ వివరాలతో మీవద్దకు రావాలి. టాక్సు హెచ్చు చేయమని వారంటే దానికి సంబంధించిన వివరాలతో మంత్రిగారు ఒక రిపోర్టు అడగాలి. అదేమీలేకుండా, ప్లాన్ పిరియడ్‌లో వున్నామని, ప్లాన్‌వలన కల్చర్ పెరుగుతుందని ఒక చాప్టర్‌లో చెప్పి మరో చాప్టర్‌కు వచ్చేప్పటికి అక్కడ యిదంతా కౌన్సిల్ చేసేస్తూవుంటే యిది ప్లాన్ అనిపించుకోదు. మనం ప్రజలకు ఏమీ చేయలేక పోతున్నాం ఒకవైపున మంత్రిగారు, ప్రభుత్వం ఎక్కడబడితే అక్కడ చెబుతున్నారు నీటి వసరులు, బిల్డింగ్సు, రోడ్లు మొదలైనవి వారికి యివ్వలేకపోగా చవగ్గా ఎంటర్‌టెయిన్‌మెంటు కూడా వారికి లేకుండా చేస్తున్నారు. ఇక్కడవున్న టాక్సేషన్ చాలా హెచ్చుగా వున్నది. అందులో సందేహం ఏమీలేదు. ఎక్కువగా వున్నదా, తక్కువగా వున్నదా అని కాదు. డ్రమెటిక్ పర్‌ఫార్మెన్సెస్‌కుగాని, ఆర్ట్ ఎగ్జిబిషన్స్‌కు గాని, మ్యూజిక్‌కుగాని యిటువంటి వాటికేమీ అసలు వుండకూడదు. సినిమా విషయంలో మనం ఆ వివరాలన్నీ ముందు పెట్టుకుని ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుందాము అందువలన, దీనిపై మళ్ళీ ఆలోచించడం అవసరం. అందుచేత యిప్పుడువున్న సూచనలను మనసులో పెట్టుకుని, చక్కగా ఆలోచించి.........

[The Minister for Revenue was found to be discussing with some officers in the officers box]

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— మంత్రిగారి దృష్టికి ముఖ్యమైన విషయాలను తీసుకురావలెనని మేము ప్రయత్నిస్తూవుంటాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— బహుశా దీనిని విత్ డ్రా చేయడానికి వారు ఆలోచిస్తున్నారేమో !

శ్రీ తెన్నేటి విశ్వనాథం · —తాత్కాలికంగా, అడ్ హాక్ గా, సమాధానాలు తీసుకుని నేను చెప్పినదానికి అరసెకెండులో జవాబు యిస్తే . . .

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — విశ్వనాధంగారు చెప్పినదానిని గ్రహించి దానిని విత్ డ్రా చేయడానికిగాను వారు పర్మిషన్ అడుగుతున్నారేమో.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— మంచిదే మేమిద్దరము చెబితే తప్పకుండా చేస్తారు, నేను చెప్పినదానికి అరసెకెండులో సమాధానం కాదు చెప్పవలసినది సైంటిఫిక్ ఎనాలసిస్ లేకుండా యిలా చేయడానికి వీల్లేదు ఎంతమంది సినీ గోవర్సు వుంటున్నారు ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్, థియేటర్ ఓనర్స్ వీరిపై దీని ఎఫెక్టు ఏ రకంగా వుంటుంది ? అనేదానికి సంబంధించి రిపోర్టు కావాలి ఇందులో అనేక విషయాలున్నాయి ఎకనామికల్ గా, సోషియోలాజికల్ గా దీని ఎఫెక్ట్సు ఏ రకంగా వుండబోతున్నాయి ? ప్లెజర్ అనేది, లీజర్ అనేది వెల్ ఫేర్ స్టేట్ లో చాలా ముఖ్యమైనది అందుచేత సోషియోలాజికల్ ఎనాలసిస్, ఆ సర్వే అవసరం. అకస్మాత్తుగా వారి నుండి మంత్రిగారు జవాబు అడుగుతున్నారు వారివద్ద జవాబు వున్నప్పటికి 'అకస్మాత్తుగా ఏమీ ఆలోచించకుండా యిప్పుడు ఆ జవాబు యిక్కడ చెప్పకండి అని మంత్రిగారికి చెబుతున్నాను. ఆ వివరాలన్నీ స్టడీచేసి, యీ టాక్సేషన్ స్ట్రక్చర్ ఏ విధంగా వుందో పరిశీలించి ఆ తరువాత ఆ పద్ధతిని మార్చుకునే టందుకు దీనిని సెలెక్టు కమిటీకి పంపించాలని నా ముఖ్యమైన ప్రార్ధన ఇప్పటిది తొందర తొందరగా అయ్యేది కాదు అంకెలను మార్చడం కాదు టాక్సులను పెంచుకుంటూ వెళ్లడం. ఆలోచించకుండా మనం యిప్పుడు తప్పు చేస్తే వచ్చే సంవత్సరంలోనే తిరిగి అమెండుమెంటు తీసుకురావలసి వుంటుంది. సైంటిఫిక్ డేటాతో, దీనిని ఆలోచించాలి అందుకని దీనిని సెలెక్టు కమిటీకి రిఫర్ చేయవలసినదిగా నేను ప్రతిపాదిస్తున్నాను

శ్రీ బి ధర్మభిక్షం (నల్గొండ) .— అధ్యక్షా, ఈ ఎంటర్ టెయిన్ మెంటుపై విధించబోయే టాక్సును పరిశీలిస్తే ఏమి తెలుస్తుందంటే — చివరి తరగతులపై విపరీతంగా పెంచుకున్నట్లుగా అనిపిస్తుంది థియేటర్ కు వెడితే మనం ఒక విషయం గమనిస్తాము మొదటి భాగం అంతా సెంట్ పర్సెంట్ నిండిపోయి వుంటుంది చివరి భాగం వన్ ఫోర్తు మిగిలి వుంటుంది. అంటే రోజుకు రూపాయో, అర్ధో కూలిద్వారా సంపాదించుకున్నవారిపై యిప్పుడు రామచంద్రారెడ్డిగారు విధించబోయే పన్నుభారం పడబోతున్నదన్నమాట ఇది చాలా ఘోరమైన విషయం. ఇంతకంటె ఘోరం యింకొకటి వుండదు. కుటుంబం అంతా పనిచేస్తే రోజుకు రూపాయి వుండదు వారి సంపాదన. అటువంటి లేబర్ పై యింత పన్నుభారం విధించడం అన్యాయం

ఫిలిం ఇండస్ట్రీకి—స్టుడియోలకు, థియేటర్లకు ప్రభుత్వం ఎయిడ్ లక్షలాది రూపాయలలోన్సు శాంక్షను చేస్తోంది ఫిలిం ఇండస్ట్రీ డెవలప్ చేయడానికి వారికి డబ్బు

యివ్వడం. అది రాబట్టుకోడానికి పేదలమీద పన్నులు వేయడం జరుగులోంది కరువు పరిస్థితులలో, తక్కువ వేతనాలున్నప్పుడు, యీ టాక్సులు పెంచడం చాల ఘోరమని మనవిచేస్తున్నాను నాగరిక దేశాలలో ఫ్రీగా చూపించవలసినవి యీ ఎంటర్‌టెయిన్‌మెంట్స్, నామినల్‌గా రేట్సు పెట్టి చూసిస్తే బాగుండేది ఇండస్ట్రియల్ ఏరియాస్, ఫారమ్స్ వున్నచోట ప్రభుత్వంవారే ఇటువంటి ఎంటర్‌టెయిన్‌మెంట్స్ సోషలిస్టు దేశాలలో చూపిస్తారు అట్లా చూపిస్తారని, దానివల్ల ప్రజలు బాగా ఎంజాయి చేస్తారని ఆయా దేశాలకు వెళ్ళివచ్చిన మంత్రులు చెబుతూవుంటారు సోషలిజంలో వున్న ప్రజానీకంమీద అధిక పన్నులు వేయడం-ఆల్ ఇండియా రేడియోకు పనికివచ్చేటట్లుగా పబ్లిసిటీ యంత్రంగా తయారుచేస్తే సరిపోదు ప్రభుత్వ యంత్రాంగాన్ని ఈ పన్నులు వేసే విధానం సోషలిస్టు ప్రభుత్వ పాలసీకే వ్యతిరేకం. సోషలిస్టు పాట్రన్ అన్న తరువాత అసలు పేదలమీద పన్నులు వేయడమే తప్పు. దీనినిగురించి ప్రభుత్వం పునరాలోచించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మనకు థియేటర్లు పెరిగాయి అంటున్నారు. ఎక్కడ పెరిగాయి? జనాభాదృష్ట్యా చూస్తే థియేటర్లు పెరగలేదు హైదరాబాదు సిటీలో హాల్సు నిండిపోయి ఎంతోమంది తిరిగిపోతూవుంటారు మూడు రూపాయల టికెట్స్ వుంటే వాటిని భరించలేక తిరిగి వెళ్ళిపోయేవారి సంఖ్య చాలా వుంటోంది. ఇండస్ట్రీలలో రాత్రిపూట, ప్రొద్దుట పనిచేసేవారు ఏదో రెండు గంటలు విశ్రాంతిగా-ఎంటర్‌టెయిన్ అవుతాము అనుకొని థియేటర్స్‌కు వెళ్ళేవారికి ఆశాభంగం కలిగే పరిస్థితులు వుండకూడదు. తెన్నేటి విశ్వనాథంగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లుగా దీనిని సెలక్టు కమిటీకి పంపి పూర్తిగా పరిశీలనచేస్తే బాగుంటుంది. ఇంకా లోతుకువెళ్ళి ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి సి. వెంకన్న:—అధ్యక్షా, ఈ బిల్లు చాలా ముఖ్యమైనదని నేను భావిస్తున్నాను. కేవలం సినిమాలు, డ్రామాలు ఎంటర్‌టెయిన్‌మెంటుకుమాత్రమే కాకుండా దేశంలో ఆధ్యాత్మిక, నైతిక, విప్లవాత్మకమైన భావాలు-ఇటువంటివన్నీ అభివృద్ధికావడానికి, మన దేశం పురోభివృద్ధిగాంచడానికి ఇది ఒక మంచిమార్గమనిఅనుకుంటున్నాను కాని, యీ సినిమాలు చూడడంవల్ల మనదేశం ఎక్కువభాగం నైతికపతనం అవుతున్నట్లు చాలమంది చెబుతున్నారు. ప్రఖ్యాత సినిమా నటుడు నాగయ్యగారుకూడ మొన్న గుత్తికి వచ్చినప్పుడు యీ సినిమాలు నడుపుతున్న విధానం చూచి చాలా బాధపడ్డారు మన యువతీయువకులను యీ సినిమారంగం తప్పుదారి పట్టించి, వారి జీవితాలకే నష్టం తెచ్చే పరిస్థితిలో వుంది. ప్రభుత్వం ఒక కమిటీ వేసి సినిమాలవల్ల ప్రజలలో ఏ విధంగా అభివృద్ధి భావాలు కలుగుతున్నాయో భావి సంతతికి ఎట్టి భావాలు కలుగుతాయో విచారించడానికి ఇంతవరకు పోలేదు. వెంటనే సెన్సారు చేయవలసిన సినిమాలనుకూడ ప్రజానీకంలో వుంచుతున్నారు. ప్రభుత్వం ఒక కమిటీ వేసి యిట్టి పరిస్థితులను అరికట్టడానికి ఆలోచిస్తుందా అని అడుగుతున్నాను.

ఇక్కడ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ అసెంబ్లీ సెషనులో వున్నప్పుడు కలిసి ఇందులో ఏమేమి వస్తాయో నిర్ణయిస్తున్నది. అందుచేత మేము ఇక్కడకు వచ్చే వరకు యీ సమావేశంలో ఏమి వస్తాయో తెలియకుండావుంది. అందువల్ల, ఇక

ముందైనా అసెంబ్లీ సభ్యులు ఇక్కడకు రాకముందే కనీసం రెండురోజులముందైనా ఏయే విషయాలు, బిల్లులు వస్తాయో మాకు తెలియజేస్తే స్టడీచేసి రావడానికి వీలుంటుంది అప్పటికప్పుడు యివ్వడంవల్ల మేము ఏమీ కంట్రిబ్యూట్ చేయలేకపోతున్నాము ఇకముందు సమావేశాలకైనా సభ్యులు గ్రామాలలో వుండగానే అజెండాలు పంపించాలని కోరుతున్నాను

ప్రభుత్వం ఏ బేసిస్‌మీద యీ పన్నులు పెంచుతున్నదో తెలియడంలేదు మన రాష్ట్రంలో పర్సంటేజి చూస్తే—సదరన్ స్టేట్సులో మైసూరు, మహారాష్ట్రప్రాంతాలలో కరువుకు గురవుతున్నవారెంతమందివున్నారో అంతకు మూడు రెట్లు కరువుకుగురయ్యే జనాభా యీ రాష్ట్రంలో వుంది. కష్టపడి ఉదయంనుంచి, సాయంత్రంవరకు పనిచేసి కాసేపు సినిమా చూద్దామనుకునేవారికి ఆ అవకాశంకూడ లేకుండా చేయడానికి రెవిన్యూ మంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. మనదేశంలో బ్రహ్మాండమైన నైపుణ్యంతో నాటకాలాడేవారు వుండేవారు రాఘవాచారిగారు మంచి కీర్తిప్రతిష్ఠలు ఇంగ్లాండులో కూడ సంపాదించారు టాక్సేషనువల్ల అటువంటి డ్రామాలకు ప్రజలు వెళ్ళడమే మానేస్తారు అసలు ఆ డ్రామా ఫీల్డే లేకుండా పోతుందని అనుమానంగా వుంది. మనం సోషలిస్టు పాట్రన్ ఆఫ్ సొసైటీ క్రియేట్ చేస్తున్నాము అంటున్నాము. అదెట్లాగో అర్థం కావడంలేదు. క్రిందినుంచి పైవరకూ ఒకే టాక్సేషను వుంది. 4 అణాలు యిచ్చే శక్తి వుండేవారికి పది రూపాయలు యిచ్చే శక్తి వున్నవారికికూడా ఒకటే పన్ను నాలుగణాల టిక్కెట్టువారివల్లనే సినిమాలకు ఎక్కువ ఆదాయం వస్తున్నది రాయలసీమలో రెండు షోలు ఆడినా వంద రూపాయలురాని సినిమా థియేటర్లు వున్నాయి. ఈ టాక్సేషను హెచ్చు అయితే వారు సినిమాహాల్సునే మూసేసుకోవలసిన పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను. సిటీలలోను, గ్రామాలలోను వుండే సినిమా హాల్సును కొన్ని కేటగిరీలుగా చేసి గ్రామాలలో వాటికి తక్కువ టాక్సు వుండేటట్లుగా చేస్తే బాగుంటుందని రామచంద్రారెడ్డిగారిని కోరుతున్నాను. లేకపోతే గ్రామాలలో సినిమారంగం అభివృద్ధికావడానికి అవకాశంలేదు దీనినిగురించి ఆలోచించాలని కోరుతున్నాను కొత్త సినిమాహాల్సు కన్‌స్ట్రక్షను ప్లాను ప్రకారం చేసినాకూడ లైసెన్సు యివ్వడంలో 6 నెలలకొకసారి ఎక్స్‌టెన్షన్ యివ్వడంతప్ప పర్మనెంటుగా లైసెన్సులు యివ్వడంలేదు ఒక సంవత్సరానికికూడ లైసెన్సు ఇచ్చే పరిస్థితి లేదు. రెవిన్యూ ఆఫీసరులచుట్టూ, పంచాయతీల, మునిసిపాలిటీలచుట్టూ, చైర్మనులచుట్టూ తిరిగి కొంత ముట్టచెప్పి లైసెన్సులు సంపాదించుకోవడంవంటివి వున్నాయని నాకు తెలుసు 6 నెలలకొకసారి ఎక్స్‌టెన్షన్‌బదులు క్రమబద్ధంగా రెండు మూడేండ్లకు ఒకసారి ఇన్‌స్పెక్ట్ చేసి తిరిగి యివ్వడం అంటే బాగుంటుంది, యీ విధానాన్ని మార్చాలని కోరుతున్నాను. సినిమా థియేటర్లకు లైసెన్సు యివ్వాలంటే రెవిన్యూవారు లోన్సు శాంక్షను చేయడానికి పెట్టిన ప్రొసీజరుకంటెకూడ ఎక్కువ పెట్టారు ఆఫీసరు లైసెన్సు యివ్వాలనుకుంటే యివ్వడానికి ప్రొవిజనువుంది, ఇవ్వకూడదు అనుకుంటే ఇవ్వకుండావుండడానికివుంది లైసెన్సులు న్యాయంగా రూల్సుప్రకారంవున్నాయా లేదా అని దర్యాప్తు చేస్తే రాష్ట్రం మొత్తంమీద ఒక్కసినిమాకూడ ఉండదు. వాస్తవానికి లైసెన్సు conditions fulfil అయిన సినిమాలు ఎన్ని ఉన్నాయని చూస్తే 90% ఉండవని సెలవిస్తున్నాను. సినిమాలు run అవుతున్నాయంటే

ఉద్యోగులమీద ఇతరులపైన ఆధారపడి నడుస్తున్నాయి. ఆ విధానానికి స్వస్తి చెప్పి simplify చేస్తే లైసెన్సు ఇవ్వడంలో ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతున్నాను. గ్రామాలలో సినిమాలకు చాలా restrictions తీసివేయాలి. బ్రహ్మాండమైన ఆదాయాలు వచ్చే హైదరాబాదువంటి పట్టణాలలోను ఏ రూల్సు అయితే ఉన్నాయో అవే రూల్సు రెండు ఆటలు ఆడినారు 100 లు రాని పల్లెటూళ్లలోకూడా అమలు చేస్తున్నారు సినీమాలలో నీళ్ల stock చేయాలని ఉంది అనుకోండి సినీమాలోని వారు నెల రోజులు త్రాగినా అయిపోవు. అంత ఎక్కువగా stock చేయాలంటున్నారు. ఎంతమంది attend అవుతారో, ఎంత consume చేస్తారో అంతవరకు పెట్టాలంటే సరిపోతుంది హైదరాబాదు సిటీలో రూల్స్ ప్రకారం ఎంత stock చేయాలంటారో చిన్న గ్రామాలలోకూడా అంతే stock చేయాలంటే అర్ధభాగం దానికే ఖర్చుచేయాలి. చాలా సినీమాలలో latrines వాడేవారే లేరు. ఇక్కడ ఏమేమి కట్టాలో అక్కడ కూడా అన్నీ కట్టాలి అంటారు. ఇది ఎట్లా ఉన్నది. అంటే-ఒక్క ఎకరం ఉన్న వాడికి లక్ష ఎకరాలున్నవాడికికూడా ఎకరానికి ఒకే పన్ను వేసినట్లున్నది. ఈ పద్ధతికి స్వస్తి చెప్పాలి, ఇది పూర్తిగా conservative view; socialist pattern of society కాదు. ఇది బ్రహ్మాండమైన ఆదాయాలు వచ్చేది మాత్రమే కాకుండా మానవత్వ వికసించడానికి అవకాశమున్నది. దానిని సెలక్టు కమిటీకి పంపితే suggestions ఇవ్వడానికి కాని amendments సూచించడానికి కాని అవకాశం ఉంటుంది. ఇంత ముఖ్యమైన బిల్లును సెలక్టు కమిటీకి పంపడం అవసరమని భావిస్తున్నాను. Taxation, Licenses మొదలైన వాటిలో కొంత రూల్సు modify చేయడానికి అవకాశం కలిగిస్తారని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, ఈ బిల్లుపై ఏకారణంచేతనో తెలియదుకాని కేవలం ఇద్దరు మాత్రమే కాంగ్రెసు పక్షంనుంచి మాట్లాడారు. మిగిలిన వారందరు తమ తరపున వకాలతు రామచంద్రారెడ్డిగారిచే ఇచ్చారనుకుంటాను. వారి పార్టీలో అభిప్రాయాలు ఏరకంగా ఉన్నాయో మేము తెలుసుకోడానికి అవకాశం లేకుండా ఈ రకంగా మమ్మల్ని అందరిని steam roll న చేయడమే కాకుండా, వారిని మాట్లాడకుండా చేశారని స్పష్టమవుతోంది మాట్లాడని రాజమల్లు, అయ్యపురెడ్డిగార్లు బలపరుస్తున్నా మని చెప్పినా వ్యతిరేకించడం జరిగింది. చాలా ఎక్కువ పడుతుందని రాజమల్లుగారు చెప్పారు. వారు చెప్పడంలో ఆశ్చర్యం లేదు. ప్రజలతో నిత్య సాన్నిహిత్యం ఉన్నవారందరు ఆ రకంగానే చెబుతారు.

శ్రీ కె. రాజమల్లు :—నేను వ్యతిరేకించలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—వ్యతిరేకించ దలచుకుంటే అక్కడ ఉండే వారుకాదు. వ్యతిరేకిస్తూ చెబుతూ బలపరచారు కనుకనే అక్కడ కూర్చున్నారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—చాలా బలహీనమైన Opposition కు ఎంత బలం ఇచ్చినా లాభం లేదనే ఊరుకుంటున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Opposition బలంగా ఉంటే, అటాంటివారు చాలామంది ఇటువైపే వచ్చేవారు. ఏ కారణాలవల్లనైనా, ఈ బిల్లును బలపరుస్తూ

మాట్లాడిన కాంగ్రెసు సభ్యులు ఎవరూ లేకపోవడం స్పష్టంగా తెలుస్తూనే ఉంది. రాజమల్లుగారు ప్రజలలో దానివల్ల కలిగే effects గురించి చెప్పారు. అయ్యపురెడ్డి గారు కనీసం tent సినీమాలకైనా లేకుండా ఉండాలని అన్నారు పంచాయతీ ఏరియా లలో రు. 100 లు అయినా రోజుకు రాని సినీమాలు ఉన్నాయని అవి మూతపడే అవసరం వస్తుందని వెంకన్నగారు చెప్పారు. మొత్తంమీద దాని effects దారుణంగా ఉంటాయని తీవ్రంగా ఉంటాయని ఆలోచించకుండా రివెన్యూ మంత్రిగారు హైదరా బాదులో కూర్చుని ఆఫీసర్ల సలహా సంప్రదింపులతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ప్రొహిబిషన్ మినిస్టర్‌గారే కల్చరల్ మినిస్టర్‌గాకూడా ఉన్నారు. ఆయనవల్ల liquor prohibition జరిగినా జరగకపోయినా culture ను మాత్రం దానివల్ల స్పష్టంగా prohibit చేయగిలుగుతారు ఇంత విపరీతంగా. 45% వరకుకూడా. entertainment tax పెంచడంలో culture ఏమాత్రం లేదు ఊరికే వెళ్ళే అవకాశం ఉండేవారికి ఏమాత్రం ఇబ్బంది లేకపోవచ్చును. గోపాలరెడ్డిగారు ముఖ్య మంత్రిగాను. ఆర్థిక మంత్రిగాను ఉన్నపుడు ఆయనకూడా ప్రతి సంవత్సరం ఏదో ఒక taxation తెస్తూనే ఉండేవారు కొద్ది కొద్దిగా పెంచుతూఉండేవారు. రామచంద్రా రెడ్డిగారు ధైర్యసాహసాలు ఉన్నవారు కనుక ఒక్క తడవే తెలంగాణా ఏరియాలలో 160 నుంచి more than one third పెంచగలిగారు. ఇంత దారుణంగా tax enhance చేసిన బిల్లును రామచంద్రారెడ్డిగారు ప్రారంభించారు రెండవ బిల్లు sugar cane bill, అదికూడా అట్లాగే చేసారు. ఏది చేసినా చేతులు ఎత్తేవారున్నారనే ధైర్యంతో పార్టీ మీటింగులు జరపవలసిన అవసరం లేదనే ధీమాతో ఇటువంటి taxation విధానం అనుసరిస్తున్నారు. ఈ సందర్భంలో మరొక్క విషయంకూడా మంత్రిగారి దృష్టికి తీసుకురావాలి. సినీమాలద్వారా చాలా లాభాలు వస్తున్నాయి. చాలా డబ్బు వస్తోందని అన్నారు ఎవరికి వస్తోంది? కొద్దిమంది actors కు producers కు వస్తోంది. Exhibit చేసేవారికి ఆపరేటర్లకు వస్తోందా అనే సమస్య తీవ్రంగా ఆలోచించాలి మేజర్ పంచాయతీలలోను మునిసిపాలిటీలలోను ఉండే సినీమాలు ఎట్లా run చేస్తున్నారంటే tax ఎగగొట్టి చేయగలుగుతున్నారు. ఎట్లా ఎగగొడుతున్నారంటే అన్ని రంగాలలోను వారికి స్నేహితులుంటారు కాబట్టి అడిగి తెలుసుకోవచ్చును Tax విపరీతంగా పెరిగితే evasion కూడా ఎక్కువ మోతాదు లోనే జరుగుతుందని దృష్టిలో పెట్టుకోవాలి. సినీమా ఆపరేటింగ్ ఛార్జీలు ఎక్కువగానే పెరిగాయని మరచిపోకూడదు. ఎలక్ట్రిసిటీ చార్జీలు ఎక్కువగానే పెరిగాయని మనకు తెలుసు. సినీమా పరిశ్రమ, exhibitors దానిని ఎంతవరకు భరించగలరనే ఏ scientific analysis మీద మంత్రిగారు ఆధారపడలేదు ఎన్నో విధాలుగా చూస్తున్నాం యూనివర్సిటీల బిల్లు సెలక్టు కమిటీకి పంపాము. తొందర లేదు. విద్యావేత్తల అభిప్రాయం తెలుసుకోవాలంటే ఆమాత్రం వినేవారు లేరు. పూర్వపు రిపోర్టులు consider చేసేవారు లేరు.

శ్రీ కె రాజమల్లు:— వెంకటేశ్వర్లుగారు చెబుతూ సినిమా హాల్సు చాల నష్టపడుతున్నాయి. ఎగ్జిబిటర్సు డబ్బు సంపాదించడంలేదు చాల యిబ్బంది పడు తున్నారని అన్నారు పేర్లు చెప్పడంలేదు. Note అందజేసిన దానిలో నుంచి information చెబుతున్నారా? వారు చెప్పారా నష్టం వస్తున్నదని?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.— వారు ఇచ్చిన information లో కూడా కొన్ని ఉన్నాయి. కొంత అనుభవంలో కూడా చూస్తున్నాము. కొంత మంది మంత్రులకు కూడా సినిమా హాల్సున్నాయి, తెలుసును, అట్లాంటి వారికి నష్టం రాక పోవచ్చును చిన్నచిన్న హాల్సు ఉన్నవారు నా అనుభవంలో అనేక ప్రాంతాలలో చూస్తున్నాం, నేనున్న గ్రామంలో సినిమా హాల్సున్నాయి. డబ్బు make up చేస్తున్నారని తెలుసును ఎట్లా డబ్బు సంపాదిస్తున్నారో తెలుసును. ప్రయివేటుగా అయితే చెప్పవచ్చుగాని పబ్లికుగా చెప్పడం వారిక్కడ లేకుండా అవన్నీ చెప్పడం మంచిది కాదు ఎవరో మంత్రులకు సినిమా హాల్సు ఉండగా లాభాలు వస్తున్నాయని ఆ అనుభవంతో అందరికి కోట్లు వస్తున్నాయని రామచంద్రారెడ్డిగారు అనుకొంటున్నారేమో అది పొరపాటు. ఈ పరిశ్రమ మాత్రం prosperous గా లేదనే విషయాన్ని అంగీకరించాలి అయితే దీనిలో ప్రొడ్యూసర్సున్నారు. మనం ప్రొడ్యూసర్సుకి వీరికి మధ్య distinction తీసుక రావలసిఉంటుంది. Exhibit చేసే theatres చూస్తే చాల precarious condition లో ఉన్నాయనే విషయం స్పష్టంగా బోధపడుతుంది అది దృష్టిలో పెట్టుకుని ఏ చట్టమైనా చేయాలి. 15% to 20% ఉండేటానిని 45% పెంచామంటే ఆ మోతాదులో వస్తాయనుకుంటే wrong calculation అవుతుంది. Scientific analysis కాదేమో అనే విషయాన్ని ఆలోచించాలని నేను మన మంత్రిగారిని కోరుతున్నాను. ఆంధ్రలో ఉండేరేట్లను తెలంగాణాలో ఉండే రేట్లను సమన్వయం చేస్తూ ఈ బిల్లు తెచ్చామన్నారు. దురదృష్టం ఏ మం చే సమన్వయం అనగానే ఒకచోట తక్కువ ఉన్నదానిని పెంచడం 1957-58 లో సమన్వయం చేశారు. తెలంగాణాలో show rate ఎక్కువ ఉంది కనుక ఆంధ్రలో పెంచారు. ఇప్పుడు ఆంధ్రలో tax ఎక్కువ ఉంది కనుక తెలంగాణాలో పెంచామన్నారు ఇది అవకాశంగా తీసుకుని కొద్దిగా ఒక టిక్కెట్టు లెక్కవేసి 4 పైసలు 5 పైసలు పెరిగింది అన్నారుగాని మొత్తం ఎంత tax అని చెప్పడానికి నిరాకరిస్తారు. అందువల్ల ఒక విషయం స్పష్టంగా బోధపడుతోంది. ఆంధ్రలో ఉన్నరేట్లు చూస్తే దానికి దీనికి ఎంత వ్యత్యాసం ఉందో ఎంత తీవ్రమయిన మార్పులు చేస్తున్నారో తెలుస్తుంది. 30 నయాపైసలలోపు అయితే 1/5 of such అనగా 6 నయాపైసలు మాత్రమే ఉండేది. 25 నయాపైసలు ఉంటే 5 నయాపైసలుండేది అది కలిపి 30 నయాపైసలు టిక్కెట్టు అమ్ముతున్నారు. ఇప్పుడు ఏమి జరుగుతున్నది? అది తీసిపారేశారు. Minimum limit 30 నయాపైసలు slab తీసి పారేసి రు. 1-50 లకి ఒకటే పెట్టారు. దానివల్ల 30 నయాపైసలు కొనుక్కునే వారు కూడా ప్రభుత్వం ప్రకటించిన రేటు ప్రకారం 35% ఇవ్వవలసివస్తుంది, 30 నయాపైసలు కొనుక్కునేవారు 35% అంటే more than 1/3 11 పైసలు 12 పైసలు tax కట్టాలి. 47 పైసలు ఖచ్చితంగా పెట్టి తీరాలి. చిల్లర ఇబ్బంది వస్తుంది. వీలులేదు కనుక 50 పైసలు అవుతుంది ఆ విధముగా 20 పైసలు ✱ వంతులు ఏ విధముగా పెరుగుతున్నదో దానినిబట్టి స్పష్టంగా బోధపడుతుంది. అందువల్ల lower slab కూడా అక్కర లేదనే నిర్ణయానికి ఏ కారణంవల్ల వచ్చారు? 30 నయాపైసలు slab తీసివేయడానికి కారణం ఏమిటి? పెద్ద వారికి చిన్నవారికి ఒకే విధముగా పెట్టారు. పెద్దపెద్ద వారు చెల్లించుకోలేరని జాలిపడి చిన్నచిన్న వారిమీద ఎక్కువగా పడుతున్నదని

దని వారిచ్చిన లెక్కలు కొంచెం జాగ్రత్తగా పరిశీలిస్తే బోధపడుతుంది. అట్లాంటప్పుడు 30 నయాపైసల మీద slab అట్టే పెట్టాలి 30 నయాపైసలలో 1/5 ఉండేది దానికి ఎంతవేయాలని ఆలోచించి చేస్తే సరిపోయేది కాని ఏమీ ఆలోచన చేయకుండా minimum slab 150 వరకు పెట్టారు 35% పెట్టారు 150 పైన 45% పెడితే ఏమిటో తెలియలేదు 45% ఎందుకుపెట్టారు ? 50% ఎందుకుపెట్టలేదో 100% ఎందుకు పెట్టలేదో నాకు ఏమీ బోధపడలేదు What is your scientific analysis? What is your scientific basis to enhance the rate in such a manner అనేటటువంటిది ఆలోచించాలి. Aims and objects చదివితే ఆ విషయం ఎక్కడాచెప్పలేదు. దానిలో ఆ విషయమేలేదు Bills publish చేసే విధానంగాని మనం వాటిని నడిపేపద్ధతిగాని చూస్తే ఏమిటికనిపిస్తుంది. మెంబర్సుకి కొంత data యిచ్చి study చేసేపద్ధతిలో బిల్సు తీసుకురావాలి. చర్చించాలి. కాని వారు సమాధానం చెప్పి చదివేస్తారు మేము రెండుమూడు రోజులు తిరగవేసి తీసుకురావలసిన అవస్థ మాకు పడుతున్నది అవన్నీచూస్తే lower slab లో ఉన్నవాటిమీద చాల విపరీతంగా ఈ taxes పెంచారనే విషయం స్పష్టం. తెలంగాణాలో అధ్వాన్నంగా ఉంది. అదికూడా పరిశీలించాలి తెలంగాణావారైనా హైదరాబాదులో ఉండడం అలవాటుపడి బహుశా గ్రామాలను పూర్తిగా మరచిపోయారేమో. ఎలక్షన్లు వచ్చినప్పుడు పోతూంటారు తెలుసును ఎలక్షను సమయంలో పోతూంటారు. బైఎలక్షన్లలో పోతూంటారు. మరొకసమయంలో పోతూంటారు కాని ప్రజల సమస్యలను అర్థంచేసుకొనడానికి నిరాకరిస్తారు ఇక్కడ కూర్చుని బిల్సుతెచ్చేవారు, బలపరచేవారు తెలంగాణా ప్రజలయొక్క ప్రతినిధులుకారని చెప్పవలసివస్తుంది. ఎందువల్ల తెలంగాణాలో 1.50 వరకు ఉంటే హైదరాబాదుకి సంబంధించి 1/5th, డిస్ట్రిక్టులో చూసుకుంటే 1/6 మాత్రమే ఆ distinction యిచ్చారు. ఆలోచనలు ఎలా మారుతాయో చూడండి మామూలుగా ఉండే distinction Rural areas లో ఉన్న ప్రజానీకం అవస్థపడుతున్నారు వారి purchasing power ఎట్లా ఉంది, Cost of living ఎంత ? Income ఎంత, per capita income ఎంత యివన్నీ దృష్టిలోపెట్టుకుని చేశారా? అని ప్రశ్నిస్తున్నాను Per capita income చూస్తే హైదరాబాదు సిటీలో ఉండేవారికంటే జిల్లాలలో ఉండేవారికి చాల తక్కువ per capita income వస్తుందనే విషయం స్పష్టంగా బోధపడుతుంది. అందువల్ల దానిని దృష్టిలోపెట్టుకుని హైదరాబాదుకు తెలంగాణా ఏరియాకి distinction draw చేయడం ప్రారంభించాలి. అసలు ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుంచి హైదరాబాదులో ఏమేమి మంచి చట్టాలున్నా అవి తీసిపారేసి ఇక ఒకటొకటే తొలగించి ఎక్కువభాగం భూస్వాములకు, పెట్టుబడిదార్లకు, భాగ్యవంతులకు అనుకూలంగా చట్టాన్ని మార్చడం, సరిచేయడం జరిగిపోతున్నదని స్పష్టముగా ప్రతినిముషము బోధపడుతున్నది. హైదరాబాదులో ఉండే టెనెన్సీ లెజిస్లేషను ఆంధ్రకు apply చేయాలంటే కొన్ని సంవత్సరాలు ప్రపంచంఅంతా తిరిగి తిరిగి వస్తుంది, చట్టం శాసన సభకురాదు. కాని ఇట్లాంటి చట్టాలు తెచ్చేటప్పుడు తెలంగాణాలో scientific గా తెలంగాణా పరిస్థితుల సాధక బాధకాలు అనుభవించిన వారు ఆలోచించి కొద్దోగొప్పో కొంచెంచేస్తే ఆ మంచినికూడా

తొలగించడానికి మంత్రివర్గం తయారైనది. లేకపోతే ఈ distinction ఎందువల్ల రద్దుచేశారు మినిష్టరుగారు రిప్లయి చెప్పేటప్పుడు ఏదో చెబితే లాభంలేదు ఒకటి రెండు ప్రశ్నలు pose చేస్తున్నాము. హైదరాబాదు చట్టంలో హైదరాబాదు డిస్ట్రిక్టుకి హైదరాబాదు సికిందరాబాదు నగరాలకి, రూరల్ ఏరియాస్‌కి యిచ్చిన distinction 1/5th & 1/6th ఎందుకు తొలగించారు? ఏ scientifc basis ను ఆధారంగా చేసుకుని యిది తొలగించడం జరిగింది అనేటటువంటి దానికి సమాధానం చెప్పాల్సిన అవసరముంది. అదేవిధముగా 150 మొదలు 300 పైసలకు ¼th ఉంది 3 రూపాయలపై చిల్లరకు మాత్రం ⅛ ఉంది. ఇప్పుడు అదిఏమీలేదు. 150 వరకు 35% పైన 45% ఎంత ఎక్కువగా పెంచారో ఏమయినా proportionate గా ఆలోచించారా అనినేను అడుగుతున్నాను 150 పైసలు పైనఉంటే ఎంత వేయవలసి వస్తుంది. 45 నయాపైసలు తరువాత ఇంకో 35 నయాపైసలు 80 నయాపైసలు వరకు ఎక్కువగా పన్ను కట్టవలసిన పరిస్థితి ఈ రోజునవస్తుంది. అందువల్ల ఇవన్నీకూడా చాల దారుణంగా ఈ బిల్లు తయారుచేయబడినది. ప్రజలు దీనిని భరించగలుగుతారా? ప్రజల యొక్క కొనుగోలుశక్తి ఏరకంగాఉంది? ఎవరైనా సినీమాలు చూడడానికి ఆస్కారంఉంటుందా? చాలా popular pictures తయారుచేయడం వల్ల ఎక్కువ డబ్బు వస్తున్నదనిచెప్పారు. ఈ మాదిరిగా పన్నులు వేయడంవల్ల సినీమాలకు డబ్బువచ్చే అవకాశం పూర్తిగా తొలగిస్తున్నారు. కొద్దోగొప్పో మంచిపని మీరు చేసిన చర్యతో పూర్తిగా రద్దయి పోతుందనే విషయాన్ని వారు దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముంది. అందువల్ల దీనిలో ఒక విషయం మాత్రం స్పష్టంగా బోధపడుతున్నది తెలంగాణా చట్టంలో కొద్దోగొప్పో మంచిగాఉన్న provision దీనిలోరద్దు చేయడం జరిగింది. Rural areas కి ఉన్న distinction actual గా వారికిఉన్న ఒనరులు దృష్టిలో పెట్టుకుని చేయకుండా కేవలం ఒకే scale provide చేయడం ఏరకంగాను సవ్యంగాలేదని వారి దృష్టికి తెస్తున్నాను అంతేకాదు, 30 నయాపైసలలోపువున్న టిక్కెట్లుమీద ఎంత ఆదాయంవస్తున్నది, 30-150 న.పై.ల మధ్య ఎంత ఆదాయంవస్తున్నది. 150 న.పై లకు ఎక్కువవున్న టిక్కెట్లమీద ఎంత ఆదాయంవస్తున్నది. దేనిమీద ఏ poportion లో ఎక్కువ ఆదాయంవస్తున్నదో ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. నాకు తెలిసినంతవరకు కాకినాడ డివిజన్‌లో 30 న.పైల లోపు టిక్కెట్లపై 12 లక్షలు వచ్చింది. 30-150 న పైల మధ్య 27.2 లక్షలు వస్తే 150 న పై.లకు ఎక్కువ వాటిపై 63 వేలు మాత్రమేవచ్చింది. గుంటూరులో 30 న.పై లోపు 17 లక్షలు 35వేలు వస్తే 30-150 న.పైల మధ్య 19 లక్షల 5 వేలు వస్తే 150 న.పైలకు ఎక్కువ వాటిపై లక్ష 85 వేలు వచ్చింది. అనంతపురం డివిజన్‌లో 30న.పై లోపు 8 లక్షలు 83వేలు; 30-150 న.పై లకు 9లక్షల 86వేలు; 150 న.పైలకు ఎక్కువ వాటికి లక్ష 59 వేలు వచ్చింది. హైదరాబాదు సిటీలోవి లెక్కలు నాదగ్గరలేవు. తాలి మొత్తంమీద చూస్తే 150 న పై.లోపు వాటిమీద ఆదాయం 95% వస్తున్నది. 30-100 న.పై.ల మీద 91% వస్తున్నది. 30 న.పై.లలోపు 60% వస్తున్నది. ఇప్పుడు 150 న.పై. పైచెల్లించేవారిపై ఎక్కువచేసినా ఎవరూ బాధపడరు. డబ్బువున్నవారికి, భూస్వాములకు సినిమా పెద్ద ఎంటర్‌టెయిన్‌మెంట్ కాదు. వారికి వేరే ఎంటర్‌టెయిన్‌మెంట్స్ వున్నాయి అటువంటివారిపై 3.00రూ.లే

కాదు, రూ 5 00 వేసినా ఇబ్బందిలేదు కాని పగలల్లా కష్టపడి సాయంకాలం ఏదో ఎంటర్‌టెయిన్‌మెంట్ కోసం వెళ్ళేవారికి దారుణమైన నష్టం కలుగచేస్తున్నారు. మధ్య తరగతి వారిపైనే అధికంగా వేస్తున్నారు. నా దగ్గరున్న లెక్కలబట్టి 1963-64 లో ఒక కోటి 34 లక్షలు దానిమీద ఆదాయం వచ్చింది. ఇదంతా మనకు రాదు అని అన్నారు మనకు అంటే ఎసంబ్లీకా, ఇక్కడ కూర్చున్న మంత్రులకా? లోకల్‌బాడీస్‌కు వస్తే దానిలో కనెక్షన్‌చార్జిచేసి మీరు దానికి ఇస్తున్నారు అది స్టేటు గవర్నమెంటు భాగం కాదా, దానిని ఇవ్వటంకాదా, అది లేకపోతే గ్రాంటు ఇవ్వవలసిన అవసరం వుండదా? దానిని ప్రజలు పన్నులుగా కట్టే అవసరం వుండదా? 6 లక్షలు కలెక్షన్ చార్జెస్ వస్తున్నదన్నారు ఈ విధంగా డివైడ్‌చేసి వున్న విషయం ఇక్కడ అయ్యపురెడ్డి వంటి చదువుకొన్నవారు, మీరు చెప్పినవన్నీ నమ్మలేరనుకోవటం పొరపాటు నా ఉద్దేశ ప్రకారం దాదాపు 2 కోట్ల వరకు పెరుగుతుంది. అయితే దానిలో యింకా ప్రమాదంకూడా వుంది రేట్లు పెంచటం వల్ల 2, 3 సార్లు చూసేవారు ఒకేసారి చూస్తారు దీనివల్ల వచ్చే ఫలితం ఏమిటి? 70 లక్షలు వస్తుందని సన్నకారు రైతుమీద పెంచటం ఏమి మంచిది? ఆక్ట్రాయ్ తీసివేశాము కాబట్టి ఇవ్వమని అంటారు దానికి వేరే మార్గాలు వున్నాయి మోటార్ వెహికిల్స్ మీద వచ్చేవి వున్నాయి. అసలు ఈ టాక్సేషన్ విధానం మారితేగాని, ఆర్థిక విధానంలో ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతి మారితేకాని, ప్రజలపై అధిక పన్నులు వేయకుండా ముందుకు పోలేరు. ఏ పన్నువేసినా డబ్బువున్న వారిపై ఎక్కువ మోతాదులో పన్ను వేయాలి ఇక్కడ కూడా 30 న. పై టిక్కెట్లపై పెంచినంత 3, 4 రూపాయలలో పెంచలేదు. ఇది సవ్యంగా లేదు కనుక మంత్రి గారు పునరాలోచించాలని కోరుతున్నాను. ఎక్కువ డబ్బు పెట్టి టిక్కెటు కొనుక్కోవటం చాలా కష్టంగా వుంటుంది కనుక వారిని దొంగపద్ధతులు అవలంబించుటకు ప్రోత్సహించిన వారవుతారని మనవి చేస్తున్నాను

ఇక, డ్రామాల గురించి అనేక మంది చెప్పారు. దీనికి అప్పారావుగారు ఎలా ఒప్పుకొన్నారో నాకు అర్థం కావటం లేదు. పూర్వం డ్రామాలకు లేని పన్ను ఇప్పుడు ఎందుకు వేయటానికి ప్రయత్నిస్తున్నారు? అనేక డ్రామా సమాజాలు వస్తున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహం వున్నా లేక పోయినా, అప్పారావుగారి ప్రోత్సాహం వున్నా లేక పోయినా అనేకులు నాటకాలు వేస్తున్నారు, చూస్తున్నారు. ఈ నాడు వీటిమీదకూడ ఇది పెట్టటంవల్ల ఇది కూడా పోతుంది ఉత్సాహం, కళమీద అభిలాష వుండటంవల్ల జేబులో డబ్బు ఖర్చు అయినా అనేకమంది ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు దీనిని కూడా చంపే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టింది ఈ కళ ఎలా నశిస్తున్నదో, డ్రామాలు ఎలా తగ్గి పోతున్నాయో, మనం చూస్తునే వున్నాము. చాలా డ్రమేటిక్ ఎసోసియేషన్స్ ముందుకు రావటం లేదు ప్రభుత్వం డబ్బు ఇస్తేనేకాని వారు under take చేస్తే పరిస్థితిలో లేరు ఈనాడు కూచిపూడి కళ చూస్తూనే వున్నాము ఒక ప్రక్క వాటిని పోత్సహించటం మాని మరోప్రక్క ఈ విధంగా టాక్స్ ఇంపోజ్‌చేస్తె ఆ కళలు ఎలా అభివృద్ధి అవుతాయి? Minister for cultural affairs అనే మాట వుండకుండా Minister for Prohibition అంటే సరిపోతుంది. మొత్తంమీద ఈ బిల్లులో వున్న ప్రొవిజన్స్

చూస్తే కల్చరల్‌ను దెబ్బ తీయటానికే గాక మామూలు క్రింది తరగతి ప్రజానీకానికి ఇబ్బంది కలుగచేసేవిగా వున్నాయని వీటిని తీవ్రంగా పునరాలోచించాలని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకు దీనిని సెలక్టు కమిటీకి పంపిస్తే ఏమి నష్టమో నాకు అర్థం కావటంలేదు సెలక్టు కమిటీకి పంపితే అక్కడ అన్ని విషయాలు వివరంగా ఆలోచించవచ్చు. ప్రభుత్వం ప్రతిసారి ఈ విధంగా పన్నులు హెచ్చిస్తూవుంటే ఎవరు ఎక్కడ వుంటారో అర్థంకాని పరిస్థితులు వస్తాయి. ఈ మధ్య ఫిలిం ఎగ్జిబిటర్స్, ఎసోసియేషన్ పెట్టుకొని మంత్రిగారి దగ్గరకు వచ్చి కలిశారు మెమోరాండం ఇచ్చారు. మాకు చెప్పుకోటానికైనా అవకాశం ఇవ్వండి అని కోరుతున్నారు. అలా ఏమి చేయకుండా ఇంత తొందరపడవలసిన అవసరం ఏమి వచ్చిందో నాకు అర్థం కావటం లేదు ప్రజాభిప్రాయానికి వదిలితే ప్రజలు ఎలాగూ అంగీకరించరనే భయంతో హుటాహుటీగా తీసుకువస్తున్నారు. దీనివల్ల వచ్చే అనర్థకాలు చాలా వుంటాయని మనవిచేస్తున్నాను. ఫిలిం ఎంక్వయిరీ కమిటీవారు రికమెండేషన్ ఇచ్చారు. అది చదివి వినిపిస్తాను.

"This Enquiry Committee recommended that the entertainment tax should be at the uniform rate of 20% only."

ఫిలిం ఇండస్ట్రీ బ్రతకాలి, ప్రజలు కొద్దో గొప్పో చూడాలి అంటే ప్రభుత్వం వారందరినీ విచారించాలి. వారంతా 20 పర్సెంట్ మాగ్జిమం వేసుకోండి అన్నారు. ఇప్పుడు మినిమమ్ కూడాలేదు. ఇక్కడ minimum కూడాలేదు Maximum 20% వేసుకుంటే minimum 35% ఎందుకు? ఈ కమిటీలన్నీ యిచ్చిన రిపోర్టును దృష్టిలో పెట్టుకోకుండా యీరకమైన చట్టము తీసుకరావడము ఏమాత్రము సవ్యముగాలేదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను పరిశీలించవలసిన విషయాలు చాలావున్నాయి. Industryలో వున్నవారు సాధకబాధకాలు చెప్పుకొంటున్నారు. వారిమీదపడే పన్ను విషయము వచ్చినప్పుడు వారిని విచారణచేసి వారికి అవకాశము కల్పిస్తూ శాసనము తీసుకరావడానికి మంత్రిగారికి అటంకము ఏమిటో బోధపడడము లేదు. ఈ సమావేశము లోనే పూర్తి కావాలంటే యింకా రెండురోజులు పొడిగిద్దాము. ఇంత hurry hurryగా చేయడమెందుకో నాకు అర్థము కావడము లేదు వారు Dy. Speaker వద్దకు వచ్చారు. వారు నాతో చెప్పారు—వారు యీ పన్ను వేయడానికి ఏమాత్రము సుముఖంగా లేరని నాకు తెలియచేశారు. బాధ్యత కలిగిన స్థానములోవున్న మీ పార్టివారే ఎవరు దానికి సుముఖంగా లేరనేది స్పష్టము ఈ రోజు మంత్రిగారు యీ చట్టాన్ని పార్టీలో ఎక్కడా విచారణ చేయకుండా ప్రవేశపెట్టడము సవ్యంగా లేదని మీ దృష్టికి తీసుకవస్తున్నాను. అధ్యక్షా, అంకెలన్నీ వివరముగా యిచ్చారు పాపము—వృత్తాలనుండి సేకరించినవి కావు. వారికి రోజూవుండే అనుభవముదృష్ట్యా సరైన figures యిస్తారు. మంత్రిగారి దృష్టికి వచ్చేవుంటాయి. House దృష్టికి తీసుక వస్తున్నాను. ముఖ్యంగా అప్పారావుగారి దృష్టికి తీసుకవస్తున్నాను. 'In class-below 4 annas 28 per cent of the cinema goers; in class—above 4 annas but not above 8 annas—37%; 8 annas and not above 1 rupee—31%; in class—above 1 rupee 9 percent" అంటే ఏమిటి? Above one rupee వుండేవారికి 9% మాత్రమే. ఈ one rupee కూడా 1-8-0 చేస్తే యీ 9% తగ్గిపోయింది.

అందువల్ల మీరు పన్ను వేయదలచుకుంటే 1-8-0 పైన వున్నవారిమీద వేయండి అంతేగాని 60%, 90%, 95% of the cinema-going population మీద యింత దారుణంగా పెంచడము ఏరకంగా బాగాలేదని మీ దృష్టికి తీసుకవస్తున్నాను Art and Culture మీద పన్ను వేయకూడదని నాగరికత ప్రపంచము అంగీకరిస్తుంది బ్రిటన్ అమెరికా దేశాలలో యిలాంటిపన్ను పూర్తిగా రద్దుచేయాలని ఆలోచిస్తున్నారట ఇతర దేశాలతో పోల్చి చూచుకుంటే యీ పన్ను చాలా ఎక్కువగా వుంది United States లో—ఎంతోపన్ను వసూలు చేసేచోట average rate of taxation is only 10%, ఇటలీ 28 5%, జపాన్ 10%, France 13 5%, Canada 8 2%, Portugal 8%, Belgium 18%, and Lebanon 22% పాపము ఎంతో అవస్థపడి యివన్నీకూడా మీ దృష్టికి తీసుకవచ్చారు ఇవన్నీ ఆలోచించి, విచారణ చేసి, వాటిలోవున్న సాధకబాధకాలను తొలగించి వారిపరిశ్రమను నాశనము చేయకుండా వుండేందుకు యీ విషయాన్ని మీ దృష్టికి తీసుకరావడము జరిగింది కాని దురదృష్ట వశాత్తు యివన్నీ ఆలోచించి, విచారణ చేసేదానికి అవకాశము లేకుండా చట్టాన్ని pas చేయమని మెడమీద కత్తిపెట్టి కూర్చుని రెవిన్యూ మంత్రిగారు శాసనము చేయ డానికి పూనుకోవడము ఏవిధంగాను సవ్యముగా లేదని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకని తిరిగి ఆలోచించి యిప్పుడు, యీ గ్రామాలకొరకు వున్న provision పూర్తిగా యిచ్చి కనీసము అభివృద్ధి అయ్యేవరకు పన్ను వేయకుండా యీనాడు వేసే పన్నును పూర్తిగా మాఫీ చేయవలసిన అవసరముంది, కనీసము రూపాయి లోపున వున్నవారికి కొంత exemption యిచ్చి rural areas కు, city area కు distinction తీసుకరావలసిన అవసరముంది. Distinction ఎందుకంటె cities లో వున్నవారి purchasing power బయటవారికంటే కొంత మెరుగుగా వుండవచ్చు దీనిని మంత్రిగారు తిరిగి ఆలోచించవలసిన అవసరముంది విశ్వనాథముగారు Select Committee proposal పెట్టారు ఈ proposal ను serious గా ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను దురదృష్టవశాత్తు ముఖ్య మంత్రిగారు లేరు. వారుంటే తప్పక ఆలోచించి అంగీకరించేవారేమో ఇప్పుడు మీరు అంగీకరిస్తున్నారా?

(The Revenue Minister noded his Head)

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—ఎటుత్రిప్పుతున్నారో అర్థము కావడములేదు. దీనిని Select Committeeకి పంపాలని కోరుతున్నాను రెండురోజులలో pass చేద్దాము దీనికిదమ్మిడి ఖర్చుకాదు మీ Select Committee లో అన్ని Cinema Halls చూడాలని అన్ని గ్రామాలకు పోవాలనికాదు. ఇక్కడ కూర్చుని విచారణచేసి ఎంతవరకు సాధ్యమైతే అంతవరకు చేద్దాము—కనీసము Select Committee కి అయినాసభ్యే మంత్రివర్గము అంగీకరించాలని విజ్ఞప్తిచేస్తున్నాను. విశ్వనాధముగారు ప్రవేశపెట్టిన అమెండుమెంటును-Select Committee proposal-మీ వెనుకసీటులో కూర్చున్న సభ్యులు అంగీకరించాలని విజ్ఞప్తిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(*Mr Speaker in the Chair*)

శ్రీ యన్ రామచంద్రారెడ్డి .—అధ్యక్షా, ఈ బిల్లు ముఖ్యోద్దేశాలను ఇంతకు పూర్వమే మనవిచేశాను దీనిపై 12 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు.

ముఖ్యమైన విషయము uniformity achieve చేయడానికిగాను కొంత increase చేయవలసివచ్చిందని ప్రథమములోనే మనవిచేశాను. కొంతమంది గౌరవ సభ్యులు మిగతా విషయాలను మరిచిపోయి ప్రభుత్వము తన ఆదాయాన్ని పెంచుకోడానికి యీ పన్ను వేస్తుందని వాదించారు ప్రభుత్వానికి యీ increment నుంచి ఎంత వస్తుందనేది లెక్క చూచుకున్నప్పుడు ప్రభుత్వము ఈ పన్నుద్వారా అధిక ఆదాయాన్ని సంపాదించడానికి ప్రయత్నిస్తున్నదనేది నిరూపణకాదు. ఈ increment లో 90% Local Bodies కు పోతుంది. Octroi Duty తీసివేయడమువల్ల Local Bodies ఆదాయము తగ్గిపోయింది. జంటనగరాలలో 34 లక్షలు తగ్గిపోయింది. దీనిని ప్రభుత్వము రీయంబర్స్‌చేస్తే బాగుంటుందని Greater Hyderabad Municipal Corporation ప్రభుత్వాన్ని అర్థిస్తున్నది. దానిని compensate చేయాలని ప్రభుత్వము యిదివరకే నిర్ణయము తీసుకొని కొంత amount కేటాయించింది. Octroi duty ఆ విధంగా వుంచినట్లయితే రానురాను వ్యాపారము పెరిగి అధిక ఆదాయము రావడానికి అవకాశముండి లోకల్‌బాడీస్ ప్రజలకు civic needs ను కల్పించడానికి అవకాశముంటుందని corporation వారు చెబుతున్నారు ఆదాయము పెరిగితేగాని సౌకర్యాలు హెచ్చుగా చేయడానికి అవకాశముండదని అందరు ఒప్పుకుంటారు Entertainment tax వల్ల 60 లక్షల income వస్తుంది 90% Local Bodies కు పోయినప్పుడు ఏ ఆరు లక్షలో ప్రభుత్వానికి వస్తుంది తప్ప హెచ్చు ఆదాయము రావడములేదు Industry నష్టపడిపోతుంది. మోయలేని భారము వేయడము జరుగుతుందని తెలంగాణాప్రాంతపు రేట్సును సమన్వయముచేయడానికి ఆంధ్రప్రాంతపు రేట్సును తీసుకువస్తున్నారని కొంతమంది గౌరవసభ్యులు సెలవిచ్చారు. తెలంగాణా, ఆంధ్రప్రాంతాలకు యిదివరకు కొంత వ్యత్యాసము వుంచడముజరిగింది. 7, 8 సంవత్సరాలు యీ వ్యత్యాసము వుంచడము జరిగింది. వెనుకబడిన ప్రాంతాలకు కొంత సౌకర్యము కల్పించాము. రానురాను Acts అన్నీ సమన్వయము చేసుకొంటున్నాము. Uniform legislation తీసుకోవడము జరుగుతుంది. వినోదపు పన్ను వేస్తే వినోదము ఎట్లా కలుగుతుంది? ప్రజలు వినోదముపైన ఆధారపడి వున్నారని చెప్పడము జరిగింది ప్రజలకు వినోదము కావలసిందే. విజ్ఞానము కావలసిందే. వికాసము కావలసిందే వీటన్నిటిని ప్రజలకు అందించడానికి ప్రణాళికలు ఏర్పరచుకోవాలి. ఆర్థికస్తోమత పెంపొందించుకోవాలి. ఈ ప్రణాళికలు వేసుకొని అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాము. అప్పారావుగారు Cultural Minister గా వున్నారు. వారు sports activities చూస్తున్నారు అక్కడ prohibition, యిక్కడ prohibition, ఆ prohibition దీనికి పెడితే బాగుంటుందని ప్రతిపక్ష నాయకులు సెలవిచ్చారు అది ఎట్లా సమన్వయము అవుతుందో లోతుగా వెళ్లి పరిస్థితి అర్థముచేసుకోకుండా యీ విధంగా అంటే నేనేమి మనవిచేయాలి? Sports activities ను గురించి అయ్యపురెడ్డిగారు సెలవిచ్చారు. వాటిమీద వినోదపు పన్ను ఎందుకు వేస్తున్నాము ఆలోచించాలన్నారు. ఆవిషయము నాకు తెలియకపోలేదు. వారు suggestion కూడా యిచ్చారు Play fields ఏర్పాటుచేయాలని. ఈ మధ్యనిర్ణయము తీసుకోవడం జరిగింది. అప్పారావుగారు 21 వ తేదీన సమావేశముఏర్పాటుచేసి Sports playing citizens ను పిలిచారు. ప్రతిపక్షనాయకులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, ప్రత్యేకంగా

విశ్వనాధముగారు, వీరిద్దరు sports వైపు అధికంగా సానుభూతిచూపించి, ఎక్కువ గ్రాంటు యివ్వాలని యిదివరకు Budget సమావేశములో సెలవిచ్చారు ఆ విధంగా యీ శాఖకు హెచ్చు గ్రాంటు యివ్వడానికి వారుకూడా సహకరిస్తే యీ sports కాని వ్వండి, cultural activities కానివ్వండి, వాటన్నిటినీ ప్రజలకు కల్పించి standard పెంచడానికి వీలు అవుతుంది వారు ఆ సూచనలు యిచ్చినందుకు ప్రత్యేకంగా ధన్య వాదాలర్పిస్తున్నాను దీనిపైన వినోదపు పన్ను వేయడములేదు ఉదాహరణకు England నుండి, Newzland నుండి teams వచ్చాయి ఆ teams వచ్చినప్పుడు స్థానిక Cricket Control Boardకు, Cricket Associationకు exemptionఇచ్చాం. Dramas కు musical performances కు మనము discriminate చేయవలసిన అవ సరముంది ఏ motive తో యీ performance జరుగుతుందో చూసుకోవాలి. Section '8' లో enabling provision కూడా వుంది. ఏ ఉద్దేశముతో వారు show జరుపుతున్నారు. లాభము పొందడానికా లేకపోతే ప్రజలకు ఆనంద ఆహ్లాదాలను కలిగించడానికా, లేకపోతే పాత కళలను పునరుజ్జీవనం చేయడానికి, వాటిని పోషించ డానికా అనేది discriminate చేయవలసిన అవసరముంది. అది చేసిన తరువాత ఎప్పుడు దీనికి exemption యివ్వాలో ఆ విధంగా exemption యివ్వడం జరుగు తోంది. Sports అన్నిటికి exemption వుంచే బాగుంటుందని చెప్పారు దానిలో వున్న లోపాలనుకూడా మనము ఆలోచించాలి ఈ income ఎవరికి పోతుంది ? Association కు పోతే ఆ Association, to intensify further activities కొరకు ఖర్చు పెడుతుందా అనేది చూడాలి. అలాకాకపోతే వ్యక్తులు లాభపడతారుతప్ప సంస్థ లాభము పొందడానికి అవకాశముండదు సర్కస్ వస్తుంది 'ఎరే-మాన్ సర్కస్' లేకపోతే యింకో సర్కస్. దానికి పూర్తి exemption యిచ్చినట్లయితే ఎవరికి పోతుంది ? ప్రొప్రయిటర్స్‌కు పోతుందా ? లేకపోతే మరి activities హెచ్చు చేయడానికి అవకాశముంటుందా అనేది చూడవలసివుంటుంది. ఇంతవరకు లెక్కలు చూచినట్లయితే State Government exemptions ను liberal గా grant చేస్తు న్నది. Board of Revenue వారు liberal గా గ్రాంటుచేస్తున్నారు Musical performancesకుగానీ, యిటువంటివిగానీ, వాటి purposeను bonafide intensionను దృష్టితో పెట్టుకుని liberal గా గ్రాంటుచేస్తున్నామని మనవిచేస్తున్నాను

శ్రీ తెన్నేటి విశ్వనాధము.—మొన్న బెజవాడలో International Tennis Match-Davis Cup Tournament జరిపించారు అక్కడి Association కు tax exemption యిచ్చారా ? జ్ఞాపకముందా ?

Sri N. Ramachandra Reddy·—I don't remember Sir, but I think it must have been granted ఎందుకంటే హైదరాబాదులో జరిగినదానికి గ్రాంటు చేశారు. ఇక్కడనుండి వెళ్ళిన team కాబట్టి విజయవాడలో జరిగినదానికికూడా grant చేశారనుకుంటాను. Any way I will verify and submit the information. ఈ పన్నులవల్ల నష్టపడుతారన్నారు ఎవరు నష్టపోతారు ? Rates పెంచినమాట వాస్తవమే Purchasing power దినదినము హెచ్చు అవుతుందా, తగ్గిపోతుందా ? Purchasing power గానీ మిగతా విషయాలుగానీ, ఏవీ analyse

